



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 81 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 1 డిసెంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## మాకొద్దీ యుద్ధం



### లక్షల మంది ఉక్రెయిన్ సైనికుల పలాయనం

**ఉక్రెయిన్ :**
ఉక్రెయిన్ పరిస్థితి ఏమో కానీ.. రష్యా మాత్రం అద్దె సైనికులను తీసుకుంటోంది. అత్యంత వివాదాస్పద దేశమైన

మిగతా 2

## బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు



### ఇస్కాన్ కీలక నిర్ణయం

**బంగ్లాదేశ్ :**
బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే హిందువులపై, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పలు సంఘాలు

మిగతా 2

## శిందేది జ్వరమా? సొంతూరు వ్యూహమా?



### వేరుకుంపటి ప్రయాణమా?

**ముంబై :** గత శనివారం మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అంటే ఇప్పటికి ఎనిమిది రోజులు. బహుశా ఏ రాష్ట్రంలోనూ ఇన్ని రోజులు ఆలస్యంగా పదవీ ప్రమాణ స్వీకారం జరిగి

మిగతా 2




# దేశంలోనే టాప్‌లో ఏపీ

## చంద్రబాబు ప్రకటన-అనంతపురంలో పెన్షన్ల

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
పెన్షన్ల పంపిణీలో ఏపీ దేశంలోనే టాప్ లో ఉందని సీఎం చంద్రబాబు ఇవాళ అనంతపురంలో సగర్వంగా ప్రకటించారు. జిల్లాలోని నేమకల్లులో డిసెంబర్ నెల పెన్షన్ల పంపిణీ ప్రారంభించిన చంద్రబాబు లబ్ధిదారులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ల మొత్తం పెంపు సహా తీసుకున్న పలు నిర్ణయాలను గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ మొత్తం 4 వేలకు పెంచామని, ఐదు నెలల్లో ఇలా 64 లక్షల మందికి 18 వేల కోట్లు అందజేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో ఏదైనా కారణంతో రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెల మొత్తం ఒకేసారి తీసుకునే అవకాశం కల్పించామన్నారు. పెన్షన్ లబ్ధిదారుల్లో ఉన్న కూలీల్ని, కార్మికుల్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతి ఉండకూడదని ముందే అధికారులకు

మిగతా 2

## రేషన్ రైస్

### మారాల్సిందెవరు... మార్పు ఎందుకు.. !



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :**
తాజాగా డిప్యూటీ సీఎం , జనసేన అధినేత పవన్ కల్యాణ్.. రేషన్ బియ్యం అక్రమాలపై కన్నెర్ర చేశారు. అక్రమ మార్గాల్లో విదేశాలకు తరలిపోతున్న బియ్యాన్ని నిలువరించేందుకు ఆయన ప్రయత్నాలు చేపట్టారు. అయితే.. అసలు రేషన్ బియ్యం విషయంలో మారాల్సిందెవరు? మార్పు ఎందుకు రావాలి? అనే ప్రశ్నలు.. కీలకంగా మారాయి. నిజానికి రేషన్ బియ్యం అక్రమ రవాణా అనేది ఇప్పుడు కొత్తగా వచ్చిన సమస్య కాదు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ సమస్య ఉంది. వైఎస్ రాజశేఖరరెడ్డి.. ఈ విషయంలో ప్రధానంగా దృష్టి పెట్టారు. ఆయన

మిగతా 2

## స్క్రిప్ట్ మీదేనా, ఆయనదా ?

### రోజాకు షర్మిల ఘాటు కౌంటర్..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో జరిగిన ఒప్పందంపై వైఎస్ జగన్ తాజాగా వివరణ ఇచ్చినా రాజకీయంగా రచ్చ మాత్రం ఆగడం లేదు. జగన్ వివరణపై ఆయన చెల్లెలు, పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించగా.. వైసీపీ నేత ఆర్కే రోజా ఆమెకు కౌంటర్ ఇచ్చారు. దీనికి ఇవాళ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎక్స్ హ్యాండిల్ షర్మిల మరో కౌంటర్ ఇచ్చారు.

గౌరవ మాజీ మంత్రి రోజా గారు.. ఇంతకు ఇది మీ రాతలా ? సాక్షి పంపిన స్క్రిప్టా ? లేక సకల శాఖ మాజీ మంత్రి రాసిందా? తెర వెనుక దాక్కొని మిమ్మల్ని ముందుపెట్టి అబద్ధాలను అందంగా వర్ణించే వాళ్లను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కొన్ని సూటి ప్రశ్నలు

మిగతా 2

## రైతులకు రూ. 2747.67 కోట్లు విడుదల



**హైదరాబాద్, విశ్వంవాయిస్‌న్యూస్:** మాయగాళ్ల మాటలు నమ్మి జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని పాలమూరు ప్రజలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో మూడు రోజుల పాటు జరిగిన రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దాదాపు 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షల రైతు కుటుంబాలకు ఇప్పటికే రుణమాఫీ చేయగా, తాజాగా ఈ వేదిక నుంచి మరో 3,13,897 మంది రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేస్తూ అందుకు అవసరమైన 2747.67 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ విడుదల చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. "ఏపీ ప్రాజెక్టులపై తేల్చండి: సీఎం రేవంత్ కీలక ఆదేశాలు" తాజాగా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో మొత్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ జరిగింది. ఈ నిధులను విడుదల చేయడంతో

## ఇసుక రవాణాకు అవకాశం కల్పించండని వేడుకుంటున్న ట్రాక్టర్ల డ్రైవర్లు



3

## జగన్‌కి సోషల్ మీడియా గుర్తుకు వచ్చింది!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
సోషల్ మీడియా వైసీపీకి పదునైన ఆయుధం అనంది అందరికీ తెలిసిందే. మెయిన్ స్ట్రీమ్ మీడియా వైసీపీని పక్కన పెట్టిన రోజులలో ఒక బలమైన అస్త్రంగా సోషల్ మీడియా వైసీపీకి అండగా నిలిచింది. వైసీపీ గురించి మంచిని జనాలకు తెలియజేయడంతో పాటు ప్రత్యర్థులు చేసే విమర్శలను ధాటీగా తిప్పికొట్టడంలో వైసీపీ సోషల్ మీడియా నిర్వహించిన పాత్ర గొప్పదనే చెప్పాలి. ముఖ్యంగా 2014 నుంచి 2019 మధ్యలో వైసీపీ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వేళ సోషల్ మీడియా ఆ పార్టీకి రక్షణ కవచంగా నిలిచింది. ఇక 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడానికి కూడా కారణం అయింది. అంతటి సోషల్ మీడియాని వైసీపీ అధికారంలో ఉన్న అయిదేళ్ల కాలంలో దూరం చేసుకుంది. వారిని అసలు పట్టించుకోలేదు. దాంతో పార్టీ

మిగతా 2

## తీరం తాకిన ఫెంగల్ తుపాను

### ఏపీ, తమిళనాడుకు రెడ్ అలర్ట్, విమానాలు రద్దు





**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఫెంగల్ తుపాను శనివారం రాత్రి పుదుచ్చేరి సమంలో తీరాన్ని తాకింది. మహాబలిపురం-కరైకల్

మిగతా 2

## కొడాలి నాని మెడకు ఉచ్చు

### ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ హయాంలో అక్రమాలకు పాల్పడిన వారి పైన వరుస కేసులు నమోదు అవుతున్నాయి. విచారణ కొనసాగుతోంది. పలువురు ముఖ్య నేతల పైన గురి పెట్టారు. సోషల్ మీడియా కేసుల తరువాత ఈ నేతల అరెస్ట్‌ల పైన పోలీసులు ఫోకస్ చేసే

మిగతా 2

## భక్త జన సందోహంతో కిటకిటలాడుతున్న కొవ్వూరు వారిహి అమ్మవారి పీఠం



3

# ఎడిటర్ వాయిస్

## ముందు మారాల్సింది ప్రభుత్వ విధానాలు

రేషన్ బియ్యాన్ని కార్డుదారులు ఎందుకు అమ్ముకుంటున్నారు ? దీనిలో వాస్తవం ఎంత? బియ్యాన్ని కార్డుదారుల నుండి కొనుగోలు చేస్తూ అక్రమంగా తరలిస్తున్నది ఎవరు? ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆదాయ మార్గాలుగా మారుతుంది .. దీనికి కారణం ఏమిటి ? పెట్టుబడి తక్కువగా ఉండటం లాభం ఎక్కువగా ఉండటం వలన కొంతమంది ఈ వ్యాపారం లిచేయడానికి చట్టాలను అతిక్రమిస్తూ వ్యాపారం చేస్తున్నారు. దీనితో బియ్యం అక్రమ రవాణా అనేది రాష్ట్రం సరిహద్దులు దాటి విదేశాలకు ఎగుమతి అవుతుంది ఇదిలి వాస్తవం కాదా ? రేషన్ బియ్యం అక్రమార్కులకు పెద్ద ఎత్తున ఆదాయ వనరుగా మారింది.... ఇందుకు కొన్ని రాజకీయ పార్టీల నాయకులు మరియు కొంతమంది అధికారుల ప్రమేయం ఉంది. వ్యవస్థల లోని కొన్ని లోపాలు కారణం కాదా ? రేషన్ మాఫియాను ఎదిరించలేని విధంగా వారు ఈ వ్యవస్థలో బలంగా నాటుకు పోయారు. ఏ అధికారులు వారిని ఎదిరించలేని పరిస్థితి చట్టాల లోని లోపాలను వారికి అనుకూలంగా మార్చు కుంటున్నారు. గతంలో రేషన్ డీలర్ ని బాధ్యుడిగా చేస్తూ డీలర్ కార్డుదారుల నుండి బియ్యం కొన్ని అమ్ముతున్నాడని ప్రచారాన్ని కొంతమంది అధికారులు, అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్షాలు రేషన్ డీలర్ పైన నిందలు (వేసి )మోపి వ్యవస్థను బలహీనపరిచారు. రేషన్ పంపిణీలో డీలర్ ప్రమేయం లేకుండా చేస్తూ గత ప్రభుత్వం కొత్తగా ఎం డి యు ఆపరేటర్ల వ్యవస్థను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈ బియ్యాన్ని అమ్ముతున్నది ఎవరు ? కొంటున్నది ఎవరు ? కార్డుదారుడు ఉచితంగా బియ్యం తీసుకొని లాభానికి అమ్ముతున్నాడు ? ఎండియూ ఆపరేటర్ కొంటున్నాడు. అతని నుండి బియ్యం అక్రమ రవాణా దారులు కొనుగోలు చేస్తున్నారు విదేశాలకు అమ్మకం చేస్తున్నారు ,, కోట్లల్లో లాభాలు గడిస్తున్నారు. ప్రతి కార్డుదారుడు ఇంటిలో కేబుల్ టీవీ ఉంటుంది ,,,,,ఇంట్లో ఇద్దరికీ ముగ్గురుకి సెల్ ఫోన్లు ఉంటున్నాయి 15 నుంచి 25 వేల రూపాయల ఫోన్లు వాడుతున్నారు,, వారి దగ్గర లక్ష రూపాయల టూవీలర్లు వాడుతున్నారు,, ప్రతిరోజు కనీసం వంద రూపాయలు పెట్రోల్ అయినా కొట్టిస్తారు. గ్యాస్ సిలిండర్ 800 పైన ఉన్న గాని కొనగలుగుతున్నారు ? ప్రభుత్వాలు రేషన్ బియ్యాన్ని ఉచితంగా ఎందుకు ఇస్తున్నారు ? ఒకపక్క ఆర్థిక శాఖ సర్వేలో ప్రజల ప్రామాణిక జీవన ప్రమాణాలు పెరిగినవి.. దేశంలో పేదరికం తగ్గిపోయింది, ప్రజల ఆదాయ వనరులు పెరిగినాయని సర్వేలు చెబుతున్నాయి. అటువంటప్పుడు కార్డుదారుడు బియ్యం కొనలేని స్థితిలో లేడు కదా ? రాజకీయ పార్టీలు బియ్యాన్ని ఉచితంగా ఇస్తూ కార్డుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని దృక్పథంతోనే ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారా ? లేక రేషన్ మాఫియా భూతాన్ని చూపిస్తూ నగదు బదిలీ ప్రవేశపెట్టాలని కుట్రలు చేస్తున్నారా. నగదుబదిలీ ప్రవేశపెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వాలకు లేనట్లయితే రేషన్ బియ్యాన్ని కిలో పది రూపాయలకు ఇచ్చిన 20 కిలోలు 200 రూపాయలు మాత్రమే అవుతుంది.కార్డుదారుడు బియ్యం అమ్ముకోవడానికి అవకాశం తగ్గిపోతుంది.ఎందుకంటే పది రూపాయలు పెట్టుబడి పెట్టి కొంటే అతను అమ్మినప్పుడు బయట పది రూపాయలకే కొంటారు. అప్పుడు కార్డుదారుడు ఇష్టమైతేనే బియ్యాన్ని తీసుకుంటాడు లేకపోతే మానేస్తాడు.బియ్యం అక్రమ రవాణా జరక్కుండా కొంత కట్టడి చేయగలుగుతారు. రేషన్ బియ్యం ప్రభుత్వము 40 రు పైబడి కేజీకి కొనుగోలు చేస్తుంది. కానీ కార్డుదారుడికి ఆ బియ్యం యొక్క ఉపయోగాలు తెలియటం లేదు. దాంట్లో ఉన్న పోషకాలు గురించి ఫోర్టిఫైడ్ రైస్ యొక్క ఉపయోగాలు గురించి కార్డుదారులకు అవగాహన కలిగించి ఆ బియ్యం అమ్ముకోకుండా చేయాలి. అప్పుడే రేషన్ అక్రమ రవాణా అనేది తగ్గిపోతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## దేశంలోనే టాప్‌లో ఏపీ

చెప్పేసినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు వెనుకబడిన అనంతపురం జిల్లా అంటే తనకు ఎంతో ప్రేమని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఇందులో వెనుకబడిన రాయదుర్గం ప్రాంతాన్ని ఎడారి కానివ్వకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. హంద్రీనీవా ప్రాజెక్టుపై రూ.4500 కోట్లు ఖర్చుపెట్టామని, మొత్తంగా రాయలసీమ ప్రాజెక్టులపై 12 వేల 500 కోట్లు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. రాయదుర్గంలోని నేమకల్లు ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత కూడా తమదేనన్నారు. తద్వారా రాయలసీమను రతనాల సీమగా మారుస్తామన్నారు.

పవన్ కామెంట్స్ పై స్పందించిన చంద్రబాబు-సీరియస్ వార్నింగ్...!

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక చక్కటి సమన్వయంతో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక విషయాల్లో ఆ ఎఫెక్ట్ కనిపించేలా చూసుకుంటున్నారు. గత నెలలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై పవన్ లేవనెత్తిన అంశాలు, ఆ తర్వాత కేబినెట్లో సోషల్ మీడియా కార్యకర్తల తీరుపై చేసిన విమర్శలపై ఘాటుగా స్పందించిన చంద్రబాబు.. సంచలన నిర్ణయాలు తీసుకుని వెంటనే అమల్లో పెట్టేశారు. ఇప్పుడు కాకినాడ పోర్టులో రేషన్ మాఫియాపైనా పవన్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందించారు. నిన్న కాకినాడ పోర్టుకు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పలు షాకులు తప్పలేదు. రెండు నెలలుగా కాకినాడ పోర్టుకు రానివ్వకుండా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని, తాను వస్తుంటే ఎస్పీ సెలవుపై వెళ్లిపోతున్నారని, తనను రేషన్ బియ్యం ఉన్న షిప్ వద్దకు వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని పవన్ చేసిన ఆరోపణలు తీవ్ర కలకలం రేపాయి. చివరకు రేషన్ మాఫియాను ఇలాగే వదిలేస్తే రేపు డ్రగ్స్ , పేలుడు పదార్థాలు కూడా ఎగుమతి చేస్తారని సంచలన విమర్శలు చేశారు. దీనిపై చంద్రబాబు ఇవాళ అనంతపురంలో స్పందించారు. "ఈ ఆరునెలల్లో ఏం చేశారు? శ్వేతపత్రం విడుదల: చంద్రబాబుకు సీబీఐ మాజీ డైరెక్టర్ ఓపెన్ లెటర్" రేషన్ బియ్యం కొని కొందరు విదేశాలకు అమ్ముతున్నారని, రేషన్ బియ్యం వ్యాపారుల్ని వదిలిపెట్టబోమని చంద్రబాబు అనంతపురం పర్యటనలో హెచ్చరించారు. రేషన్ మాఫియాపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడ చూసినా మాఫియా, దోపిడీ ఉందని, అంతా ప్రక్షాళన చేస్తామంటూ చంద్రబాబు హెచ్చరికలు జారీ చేశారు. నిన్న పవన్ కామెంట్స్ పై వెంటనే స్పందించని చంద్రబాబు.. ఇవాళ అనంతపురంలో చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే వీటిని సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది.

## రేషన్ రైస్

మరణం తర్వాత.. ఈ విషయం పక్కకు పోయింది. రేషన్ బియ్యం పేరుతో పేదలకు ప్రభుత్వాలు ఇస్తున్న బీటీ బియ్య.. దొడ్డుగా ఉండడంతోపాటు.. ఇవి త్వరగా అరగకపోవడం, అన్నం ముద్ద కావడం, తిన్నాక అనారోగ్య సమస్యలు వస్తుండడంతో రేషన్ బియ్యాన్ని తీసుకునే పేదలు.. వాటిని తెగనమ్మి.. నాణ్యమైన బియ్యాన్ని ఎంత ఖరీదుకైనా కొనుగోలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఎప్పుడో గుర్తించాయి. ఈ విషయం జనసేన అధినేత పవన్‌కు కూడా తెలుసు. ఒక్కసారి 2019 ఎన్నికలకు ముందుకు వెళ్తే.. అప్పటి ఎన్నికల ప్రచారంలో పవన్ ఇదే విషయాన్ని చెప్పారు. %--%రేషన్ బియ్యం తింటే కడుపునొప్పి వస్తోందని, వళ్లు నొప్పులు వస్తున్నాయని.. ఇప్పుడు ఇక్కడివారు చెప్పారు. అందుకే మేం అధికారంలోకి వస్తే.. రేషన్ బియ్యానికి అయ్యే ఖర్చును వారి ఖాతాలో వేస్తా. దీంతో వారు నాణ్యమైన బియ్యాన్నికొనుగోలు చేసేలా చూస్తాం అని చెప్పారు. కానీ, అది సాధ్యంకాలేదు. ఇక, వైసీపీ అధినేత జగన్ కూడా.. అదే ఎన్నికల కు ముందు.. రేషన్ బియ్యం సమస్యను తెలుసుకుని.. నాణ్యమైన సన్నబియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇది కొన్నాళ్లు నడిచింది. తర్వాత.. మళ్లీ ఆగిపోయింది. అంటే.. మొత్తంగా రేషన్ బియ్యం ప్రజలు వినియోగించుకోవాలని నిజంగానే ప్రభుత్వాలు భావిస్తే.. వారు ఆనందంగా తీసుకునేందుకు, తినేందుకు ఉపయోగపడే నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తే.. బియ్యం అమ్ముకోవాలని ప్రజలు కూడా భావించరన్న విషయాన్ని గుర్తించాల్సి ఉంది. ఆదిశగా చర్యలు తీసుకుంటే.. అక్రమాలు వాతంటత అవే ఆగిపోతాయనడంలో సందేహం లేదు.

## మాకొద్దీ యుద్ధం

ఉత్తర కొరియాతో పాటు ఇటీవల యెమెన్ సైనికులనూ రంగంలోకి దింపింది. ఏ యుద్ధమైనా పోరాడేది సైనికులే.. గ్రౌండ్ లో వారే లేకుంటే శత్రువు/ప్రత్యర్థిదే విజయం.. రెండున్నరేళ్లుగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఇప్పటికే సైనికులకు సంబంధించి అనేక కథనాలు వచ్చాయి. లక్షల మంది సైనికులు చనిపోయినట్లుగా, మరికొన్ని లక్షల మంది గాయపడినట్లుగా వార్తలు వినపించాయి. అంటే.. రష్యా.. ఉక్రెయిన్ లది ఒకటే సమస్య అని తెలిసిపోతోంది. కాగా, రష్యా తనకు సైన్యం సరిపోక వివిధ దేశాల నుంచి సైనికులను తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్ కు చెందిన కొందరు యువకులను ఉద్యోగాల పేరిట రిక్రూట్ చేసుకుంది. అక్కడ పరిస్థితి భరించేలేక యువకులు మొరపెట్టుకోవడంతో భారత ప్రధాని మోదీనే జోక్యం చేసుకున్నారు. అద్దె సైనికులు ఉక్రెయిన్ పరిస్థితి ఏమో కానీ.. రష్యా మాత్రం అద్దె సైనికులను తీసుకుంటోంది. అత్యంత వివాదాస్పద దేశమైన ఉత్తర కొరియాతో పాటు ఇటీవల యెమెన్ సైనికులనూ రంగంలోకి దింపింది. అంటే పరోక్షంగా ఇది ప్రపంచ యుద్ధంగా మారుతోంది. ఇక ఉక్రెయిన్ కు సొంత సైన్యమే దిక్కు. ఇతర దేశాల సైనికులను దించే అవకాశం లేదు. అయితే, ఇప్పుడు ఉక్రెయిన్ కు సైనికుల పలాయనం పెద్ద సమస్యగా మారిందట. రష్యా దూకుడు ముంగిట.. 2022 ఫిబ్రవరిలో మొదలైంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం. ఇటీవలే ఉక్రెయిన్ విద్యుత్తు వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుంది రష్యా. దీంతో చాలా వరకు దేశం చీకట్లో మగ్గింది. ఇలాంటి సమయంలో ఉక్రెయిన్ సైనికులు పారిపోతున్నారట.

## బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు

నిరసన చేస్తున్నాయి. ఇప్పటికే ఇస్కాన్ ప్రతినిధిని సైతం అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో మరింత ఉద్రిక్తత నెలకొంది. ఇందులో భాగంగా ఇస్కాన్ కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాలోని హిందువుల భద్రత కోసం డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ప్రార్థనలు చేపట్టనున్నట్లు ఇస్కాన్ వెల్లడించింది. బంగ్లాదేశ్‌లోని ఛటోగ్రామ్‌లో ఇప్పటికే మూడు ఆలయాలు ధ్వంసం చేశారు. వందలాది మంది ప్రజలు నినాదాలు చేస్తూ ఆలయాలపై ఇటుకలు, రాళ్లు విసిరారు. దీని వల్ల శనీశ్వర ఆలయం, మరో రెండు ఆలయాల తలుపులు దెబ్బతిన్నాయి. కొత్వాలి పోలీస్ స్టేషన్ చీఫ్ అబ్దుల్ కరీం ఈ దాడిని ధ్రువీకరించారు. దేవాలయాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారని తెలిపారు.

## శిందేది జ్వరమా? సొంతూరు వ్యూహమా?

ఉండదు. మహారాష్ట్రతో పాటే ఎన్నికలు జరిగిన జార?ండ్ లో జేఎంఎం ప్రభుత్వం ఏర్పాటైంది. కానీ, మహారాష్ట్ర ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి మాత్రం ఇంకా కొలువుదీరలేదు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో బీజేపీనే 132 సీట్లు సాధించింది. సాధారణ మెజారిటీకి ఇది 13 మాత్రమే తక్కువ. అయితే, ఇంకా సీఎం ఎవరనేది తేలలేదు. అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే సహజంగా ఆ పదవిని తీసుకుంటుంది. పైగా మహారాష్ట్ర వారికి అత్యంత కీలకం. కానీ, రెండున్నరేళ్ల కిందట ఉమ్మడి శివసేనను చీల్చిన ఏక్ నాథ్ శిందే కు సీఎం పదవి ఇచ్చింది. ఆయన సారథ్యంలోనే మహాయుతిగా ఎన్నికలకు వెళ్లి గెలిచింది. దీంతో శిందే తనకు మరోసారి కీలక బాధ్యతలు కోరుతున్నారు. అయితే, అది సీఎం పదవా? హోం శాఖతో కలిసిన డిప్యూటీ సీఎం పదవా? అనేది తేలడం లేదు. రూ.5,900 కోట్లు మాయం... అతడి గర్ల్ ఫ్రెండ్ ఎంత పని చేసిందంటే..? సమావేశం రద్దు చేసుకుని.. మహారాష్ట్ర రాజకీయాల్లో శిందే వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారుతోంది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న శిందే మహా యుతి కూటమి ముఖ్య నాయకుల సమావేశాన్ని రద్దు చేసుకున్నారు. దీనిపై శివసేన నేత సంజయ్ శిర్సాట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త ప్రభుత్వంలో శిందేను పక్కనబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. హోం శాఖను డిప్యూటీ సీఎంకే ఇస్తారని.. ఇప్పుడు బీజేపీ సీఎం పదవి తీసుకుంటే.. హోం శాఖను శివ సేనకు ఇవ్వాలని.. కానీ, తమవద్దే ఉంచుకోవాలని బీజేపీ చూస్తోందని పేర్కొన్నారు.

## స్క్రిప్ట్ మీదేనా, ఆయనదా ?

అడుగుతుందని వైఎస్ షర్మిల ఇందులో ఆమెను ప్రశ్నించారు. దేశంలో సోలార్ విద్యుత్ ధరలు గణనీయంగా తగ్గుతుంటే 25 ఏళ్ల కాంట్రాక్ట్ ఎందుకు చేశారని, 5 ఏళ్ల తర్వాత రూ 1.50 పైసలకే యూనిట్ ధర వచ్చునేమో కదా అని ప్రశ్నించారు.

ఇతర రాష్ట్రాల ఒప్పందాలను సమీక్షించకుండా ఏకపక్షంగా అదానీ వద్ద రూ.2.49 పైసలకు ఎందుకు కొన్నారని, అదానీ మీద మీకు అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. 2020 లో గుజరాత్‌లో సోలార్ యూనిట్ ధర కేవలం రూ 1.99 పైసలు మాత్రమేనని, మరి వెనకబడిన మన రాష్ట్రం అదానీ వద్ద 2021లో 50 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొనాల్సి వచ్చిందని అడిగారు. ఇది రాష్ట్రం నెత్తిన అధిక భారం మోపినట్లు కాదా అన్నారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో ట్రాన్స్మిషన్ చార్జీలు లేవని, రూ 2.49 పైసలకే యూనిట్ ధర పడిందని చెప్పినా వీలింగ్ ఛార్జీలు, GST అన్ని కలిపి యూనిట్‌కి రూ. 4.16 పైసలు పడుతుందని విద్యుత్ రంగ అధికారులే చెప్తున్నారని, ఇది నిజం కాదా అని షర్మిల ప్రశ్నించారు. 2021లో సెకీ, NTPC సంస్థలు 20 గిగావాట్ల సోలార్ విద్యుత్‌కి పిలిచిన టెండర్లలో రూ. 2.14 పైసలకే పలు కంపెనీలు ముందుకు వచ్చాయన్న సంగతి మీకు తెలియదా అని అడిగారు. 2021లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో టీపీ సౌర్యా అనే సోలార్ కంపెనీ రూ.2.14 పైసలకు, ఏఐ జోమయ్య అనే కంపెనీ రూ.2.15 పైసలు కోట్ చేసిన సంగతి మీరు గమనించలేదా అని అడిగారు. 2021లో రాజస్థాన్‌లో NTPC రెన్యువల్ ఎనర్జీ 1750 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం పిలిచిన టెండర్లలో యూనిట్ ధర రూ. 2.17 పైసలకు ఇచ్చేందుకు ముందుకొచ్చిన సంగతి మీరు చూడలేదా అని రోజాను షర్మిల ప్రశ్నించారు. గుజరాత్‌లో రూ 1.99 పైసలు, రాజస్థాన్‌లో రూ 2.17 పైసలు, మధ్యప్రదేశ్‌లో రూ 2.14 పైసలు, మరి అదే ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రూ. 2.49 పైసలు పెట్టి కొనడం తక్కువ ధరనా ? ఇదెక్కడి బంపర్ ఆఫర్ అని నిలదీశారు. చంద్రబాబు హయాంలో సోలార్ పవర్‌కి ఎక్కువ పెట్టి కొన్నారు అంటున్నారు. 2019లో మీరు అధికారంలో వచ్చాకా దానిపై ఎందుకు దర్యాప్తు జరిపించలేదని ప్రశ్నించారు. టెండర్లు రద్దు చేశారు సరే.. మరి దాని వెనుక మర్మం ఏంటో విచారణ చేయాలి కదా ? 5 ఏళ్లు అధికారంలో ఉండి గుడ్డి గుర్రాలకు పళ్ళు తోమారా అని కడిగి పారేశారు? అటు తిప్పి,ఇటు తిప్పి ఇంగ్లీష్‌లో చెప్పినా, తెలుగులో చెప్పినా నిజాన్ని మాత్రం దాచలేరన్నారు. అమెరికా దర్యాప్తు సంస్థల కళ్లు మూయలేరన్నారు.

## రైతులకు రూ. 2747.67 కోట్లు విడుదల

పాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వర్చువల్ గా ప్రారంభించారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మహిళా సమాఖ్య కోసం 255 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వానికి ఇకనుంచి రైతులే బ్రాండ్ అంబాసిడర్లు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామన్నారు. రైతే రాజు అని ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయడంతో పాటు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అన్న పరిస్థితుల నుంచి రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించడమే కాకుండా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇచ్చిన సందర్భంలో రైతు పండుగ చేసుకుంటున్నం. గ్రీన్ చానెల్లో నిధులు విడుదల చేయించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారించే బాధ్యత తీసుకుంటామన్నారు సీఎం రేవంత్. "సమగ్ర కుల కుటుంబ సర్వే వివరాలు నమోదు చేసుకున్న సీఎం రేవంత్" కొడంగల్ రుణం తీర్చుకోవాలని 1300 భూ సేకరణ చేసి పరిశ్రమలు స్థాపించి 25 వేల మంది మహిళలకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రయత్నం చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నరు. అమాయకులను రెచ్చగొడుతున్నరు. భూమి అందరికీ ఆత్మగౌరవం. అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ తప్పడం లేదు. అవసరమైతే భూ సేకరణకు రెట్టింపు పరిహారం చెల్లించడమే కాకుండా నష్టపోయిన కుటుంబాల పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయయని సీఎం రేవంత్ వివరించారు. ఇక్కడ పుట్టిన వాడిని... గిట్టేది కూడా ఈ గడ్డమీదే. ముఖ్యమంత్రిగా ఉండి ఈ జిల్లాకు నీళ్లు ఇవ్వకపోతే, నిధులు ఇవ్వకపోతే, అభివృద్ధి చేయకపోతే చరిత్ర క్షమించదు. జిల్లా వాసిగా నా బాధ్యత నాకు తెలుసు. భారీ స్థాయిలో జరిగిన ఈ రైతు పండుగలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదార్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుపాను

మధ్య పుదుచ్చేరి సమీపంలో తుపాను తీరం దాటే ప్రక్రియ ప్రారంభమైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రక్రియ దాదాపు 4 గంటల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. గడిచిన 6 గంటల్లో 7 కి.మీ వేగంతో కదిలిన ఫెంగల్ తుపాను.. శనివారం రాత్రి 11.30 గంటల సమయానికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను తీరం దాటే సమయంలో 70 నుంచి 80 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని ఈ జిల్లాలకు వర్షాల అలర్ట్ తుపాను ప్రభావం తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలపైనా తీవ్రంగానే ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను ప్రభావంతో ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కోస్తాంధ్రలో చాలా చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. తిరుపతి, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 20 సెం.మీ వర్షపాతంతోపాటు ఫ్లాష్ ఫ్లడ్స్ (ఆకస్మిక వరదలు) వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. తమిళనాడులోని చెన్నై, పుదుచ్చేరిలో బలమైన ఈదురుగాలులతోపాటు భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. అధికారులు, ప్రజలను అప్రమత్తం చేసింది.

## మెడకు ఉచ్చు

అవకాశం కనిపిస్తోంది. గుడివాడలో వరుస ఫిర్యాదులతో మాజీ మంత్రి కొడాలి నానికి ఉచ్చు బిగుస్తోంది. అదే సమయంలో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. కొడాలి నాని ఎక్కడ మాజీ మంత్రి కొడాలి నాని పై వరుస కేసులు నమోదవుతున్నాయి. వైసీపీ హయాంలో టీడీపీ నేతల ను లక్ష్యంగా చేసుకొని కొడాలి నాని తరచూ తీవ్ర వ్యాఖ్యలు చేసేవారు. దీంతో, కూటమి అధికారం లోకి వచ్చిన తరువాత కొడాలి నానిని పైన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఫిర్యాదులు చేసారు. టీడీపీ కేడర్ నుంచి కొడాలి నాని అరెస్ట్ కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో గుడివాడలో జగనన్న కాలనీల్లో అక్రమాలు జరిగాయంటూ తాజాగా మరో కేసు నమెదు అయింది. ఈ కేసులో విచారణ వేగవంతం అయింది.వరుస ఫిర్యాదులతో గుడివాడలో జగనన్న కాలనీల కోసం 173 ఎకరాల భూమి సేకరించారు. మెరక పేరుతో అనుచ రులకు వర్క్ ఆర్డర్స్ ఇచ్చారని నాని మీద ఆరోపణలు ఉన్నాయి. అలా తనకు కావాల్సిన వాళ్లకు పనులు అప్పగించి 8కోట్ల రూపాయలతో పనులు చేపట్టి.. 40 కోట్ల దాకా స్వాహా చేసినట్లుగా కొడాలి నాని పైన ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే ఈ వ్యవహారం పైన విజిలెన్స్ విచారణ చేసింది. ఏపీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. జగనన్న కాలనీల కోసం గుడివాడ నియోజకవర్గం మల్లాయ పాలెంలో 178.3 ఎకరాలు సేకరించారు. ఎకరా రూ.52 లక్షలు పెట్టి కొన్నారని తెలుస్తోంది. అక్కడ చదును చేయటం కోసం మెరక వర్క్ ఆర్డర్లు పొందిన వారంతా కొడాలి నాని అనుచరు లనే ఫిర్యాదులు ఉన్నాయి. నాని మెడకు ఉచ్చు నాని బినామీలే పనులు చేయించారనే ఆరోపణలతో విచారణ కొనసాగు తోంది. ఈ నివేదిక ఆధా రంగా కొడాలి నాని పైన చర్యలకు దిగే అవకాశం ఉంది. టీడీపీ పైన వైసీపీ హాయంలో విరుచుకు పడిన కొడాలి నాని..వల్లభనేని వంశీ ఇద్దరూ మౌనంగా ఉంటున్నారు. ఎక్కడా ఎలాంటి వ్యాఖ్యలు చేయటం లేదు. పార్టీ వ్యవహారాల్లోనూ పాల్గొనటం లేదు. కేసులు వెంటాడుతున్న సమయంలోనే ఇద్దరు నేతలు సైలెంట్ అయ్యారనే అభిప్రాయం ఉంది. అయితే, పూర్తి ఆధారాలతోనే కొడాలి నాని విషయంలో ముందుకు వెళ్లాలని ప్రభుత్వంలోని ముఖ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో, నాని విషయంలో రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు ఉంటాయనేది ఉత్కంఠగా మారుతోంది.

## గుర్తుకు వచ్చింది!

కోసం అభిమానంగా పనిచేసిన వారు అంతా మెల్లగా సైలెంట్ అయిపోయారు. అది 2024 ఎన్నికల మీద తీవ్ర ప్రభావం చూపించింది. అధికారంలో ఉన్న పార్టీగా వైసీపీ చేసిన మంచి పనులను కూడా చెప్పుకోలేక చతికిలపడింది. ఇదంతా గతం. అయితే ఇపుడు మళ్లీ జగన్ సోషల్ మీడియా ఆవశ్యకతను గుర్తించారు అని అంటున్నారు. తాజాగా పార్టీ క్యాడర్ తో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సాధారణ కార్యకర్త నుంచి ఎంపీ వరకూ అందరూ సోషల్ మీడియాలో ఉండాలని కోరారు. అంతా ఫేస్ బుక్, ఇన్స్టా, వాట్సప్ వంటి సోషల్ మీడియా వేదికలతో కనెక్ట్ కావాలని దిశా నిర్దేశం చేశారు. గ్రౌండ్ లెవెల్ లో ఎక్కడ ఏ రకమైన అన్యాయం ప్రజలకు జరిగినా వాటిని వెంటనే వీడియోలుగా తీసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని జగన్ కోరారు. ఒక సంవత్సరం పూర్తి అయ్యేసరికి ప్రతీ ఇంట్లో ప్రజలు చంద్రబాబుని టీడీపీని ప్రశ్నించే స్థాయిలో వైసీపీ సోషల్ మీడియా తన ప్రతాపం చూపించాలని జగన్ కోరారు. మొత్తానికి చూస్తే సోషల్ మీడియాతో వైసీపీ కనెక్షన్ తెగింది అన్న సత్యాన్ని జగన్ బాగానే గుర్తించారు అని అంటున్నారు. గతంలో సోషల్ మీడియా ఎంతో శక్తివంతంగా ఉన్న నాడు దానిని పదిలపరచుకుని పటిష్టం చేసుకుని ఉంటే ఈ రోజున మళ్లీ ఈ రకమైన పిలుపు అధినాయకత్వం స్థాయిలో ఇచ్చి ఉండే అవకాశం వచ్చేది కాదు కదా అని అంటున్నారు. వైసీపీ సోషల్ మీడియా ఇపుడు పూర్తిగా వీక్ అయింది. మరో వైపు చూస్తే వారిలో నైతికంగా కూడా ధీర్యం స్థైర్యం దెబ్బ తిన్నాయని అంటున్నారు. ఇక అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం సోషల్ మీడియాలో వైసీపీ క్యాడర్ పోస్టులు పెడితే వెంటనే కేసులు పెట్టే పరిస్థితి ఉంది. దాంతో ఆ కాస్తా అభిమానం ఉన్న వారు కూడా ఇపుడు సైడ్ అయిపోయారు అని అంటున్నారు సోషల్ మీడియాలో చురుకుగా పాలుపంచుకోవాలని జగన్ కోరడం వరకూ బాగానే ఉంది కానీ సగటు కార్యకర్త ఇంటికి వచ్చి పోలీసులు కేసులు పెడుతూ పోలీస్ స్టేషన్ల వెంట తిప్పుతూంటే ఎవరు అండగా ఉంటారు ఎవరు భరోసా ఇస్తారు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. వైసీపీ కోసం ఇల్లూ ఒళ్ళూ గుల్ల చేసుకుని ఈ రోజున కష్టపడితే రేపటి రోజున వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం మరోసారి వస్తే అపుడు కష్టపడిన క్యాడర్ కి గుర్తింపు ఇస్తారా లేక 2019 నుంచి 2024 వరకూ ఉన్నట్లుగానే పట్టించుకోకుండా పక్కన పెడతారా అన్న ప్రశ్నలు కూడా వైసీపీ క్యాడర్ లో వస్తున్నాయని అంటున్నారు. వాళ్ళను కనీసం పట్టించుకుంటారా అన్న మాట కూడా క్యాడర్ నుంచి వస్తోంది. నిజానికి ఇది చాలా పెద్ద చర్చ. పార్టీ కోసం పదేళ్ళ పాటు అలుపు లేకుండా పనిచేసిన వారు అయిదేళ్ల అధికారంలో ఏమీ కాకుండా పోయారు. దాంతో ఒక విధంగా వారు పూర్తి నిరాశలో నిర్లిప్తంగా ఉన్నారు. అలాంటి వారిని దారిన పెట్టాలీ అంటే కచ్చితంగా వైసీపీ అధినాయకత్వం నుంచి గట్టి భరోసా ఉండాలి. అంతా సోషల్ మీడియాకు కనెక్ట్ అవండి అని దిశా నిర్దేశం చేస్తే సరిపోదని అంటున్నారు. అపుడే వైసీపీ క్యాడర్ పూర్వం మాదిరిగా రీ యాక్టివ్ అయ్యే చాన్స్ ఉందని అంటున్నారు. ఇదిలా ఉంటే వైసీపీ అధినాయకత్వం చేసుకున్న స్వయంకృపరాధం వల్లనే బలమైన నమ్మకం కలిగిన సోషల్ మీడియా వింగ్ ఈ రోజు ఇలా దూరం అయింది అని అంటున్నారు. ఇపుడు కొత్త పార్టీ మాదిరిగా అంతా మళ్లీ యాక్టివ్ కావాలని కోరాల్సి వస్తుంది అంటే పూర్తి స్థాయిలో పెద్దలు ఆలోచించుకోవాల్సి ఉందని అంటున్నారు.

## ఇసుక రవాణాకు అవకాశం కల్పించండని

# వేడుకుంటున్న ట్రాక్టర్ల డ్రైవర్లు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ ఇసుక ర్యాంపు నందు మాకు కూడా ట్రాక్టర్ల ద్వారా గృహ నిర్మాణాలకు ఇసుక రవాణా అవకాశం కల్పించండని ఇనుగంటి వారి పేట, రాజంపేట, కాటవరం, జాలిముడి, రఘుదేవపురం, కూనవరం గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు జిల్లా అధికారులను,మండల అధికారులను వేడుకుంటున్నారు. ఇసుక ర్యాంపు నుండి ఐదు కిలోమీటర్లు ఉన్న గ్రామాలకు చెందిన వారు ఉచితంగా ఇసుక ర్యాంపు నుండి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించుకోవచ్చునని ఆదేశాలు ఉన్నప్పటికీ ముగ్గళ్ళ గ్రామం నందు స్థానిక ఇసుక ట్రాక్టర్లు మాత్రమే ఇసుకను తరలిస్తున్నారని సమీప ప్రాంత గ్రామాలకు చెందిన ఇసుక ట్రాక్టర్ల వారికి అవకాశం కల్పించడం లేదని ఆయా గ్రామాలకు చెందిన పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులకు తెలియజేసినా చూసి చూడనట్లు వ్యవహరించడం పై ట్రాక్టర్ డ్రైవర్లు లబోదిబోమంటున్నారు. ముగ్గళ్ళ గ్రామానికి చెందిన ట్రాక్టర్లకు మాత్రమే ముగ్గళ్ళ ఇసుక ర్యాంపు నందు తవ్వుకోవాలని సమీప గ్రామాల వారు ముగ్గళ్ళ ఇసుక ర్యాంపుకు వెళ్ళ వద్దని రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకూ సమంజసం అని ట్రాక్టర్ డ్రైవర్లు ప్రశ్నిస్తున్నారు. మాకు మండల అధికారులు న్యాయం చేయకపోతే సోమవారం జిల్లా కలెక్టర్ అధికారికి మా సమస్యలపై వినతిపత్రం అందజేస్తామని ఆయా గ్రామల ట్రాక్టర్ డ్రైవర్లు విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు. అందరికీ సమన్యాయం చేయాల్సిన రెవిన్యూ అధికారులు ముగ్గళ్ళ గ్రామనికి చెందిన ట్రాక్టర్లు, డ్రైవర్లకు మాత్రమే ఎందుకు అంత ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారో మాకు అర్థం కావట్లేదని ట్రాక్టర్ డ్రైవర్లు అంటున్నారు. ఇసుక అవసరత అనేక గ్రామాలకు ఉందని, గృహ నిర్మాణాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయని, వంగలపూడి ఇసుక ర్యాంపు వరకూ వెళ్లాలంటే మాకు ఆయిల్ ఖర్చు తప్ప మిగిలేది ఏమీ ఉండడం లేదని పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో రైతు వారి ట్రాక్టర్లకు పనిలేక రైతులు అప్పుల్లో కూరుకుపోయి అటు వ్యవసాయంలో మిగిలేది ఏమీ లేక ట్రాక్టర్లు అమ్మేసుకుని రోడ్డున పడిన సందర్భాలు ఎదురైయాయని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా ట్రాక్టర్ల వాయిదాలను తీర్చుకునేందుకు ఆశ పడుతున్న తరుణంలో నేడు కూటమి ప్రభుత్వంలోనూ డ్రైవర్లుకు తిప్పలు తప్పడం లేదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే, అలాగే తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ట్రాక్టర్ డ్రైవర్లకు ముగ్గళ్ళ ఇసుక ర్యాంపు నందు ఇసుకను అవసరాలకు తీసుకు వెళ్లేందుకు అనుమతులను జారీ చేయాలని ట్రాక్టర్ డ్రైవర్లు కోరుతున్నారు. ట్రాక్టర్ల వాయిదాలు కట్టలేక అప్పుల్లో కూరుకుపోయామని ట్రాక్టర్ డ్రైవర్ల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు సహకరించాలని అచంటి రఘురామ్,కోరాశివ, మేడసాని కోటియ్య,నల్లి రవి,అల్లాటి వీరబాబు,వరదా వంశీ, పత్తిపాటి చౌదరి,మొగతడకల వెంకటరత్నం,మెరుపు రాజు,మానుకొండ దొరబాబు,దూళ్ళ అనీల్,కత్తుల యేసు తదితరులు అధికారులను కోరుతున్నారు.

## సీతానగరం డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై

# విద్యార్థులకు అవగాహన



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం డిగ్రీ కళాశాల నందు కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ మరియు సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్ బి రామ్ కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన మరియు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మొబైల్ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయని, పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ సీతానగరం సబ్ ఇన్స్పెక్టర్ డి.రామ్ కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు వరి కోతలు

# కోయొద్దు



**ఏలూరు, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఫంగల్ తుపాన్ కారణంగా జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెండు రోజులు వరి కోతలు కోయవద్దని రైతులకు జెసి పి.ధాత్రిరెడ్డి సూచించారు. దెందులూరు, భీమడోలు, ఉంగుటూరు మండలాల్లో ఆమె శనివారం పర్యటించారు. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడవకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వాతావరణాన్ని గమనిస్తూ వరి పంటను, ఆరబెట్టిన ధాన్యాన్ని రక్షించుకుంటూ అందరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండే బరకాలు అన్నిటిని రైతులకు అందించాలని అన్ని డిపార్ట్మెంట్ అధికారులను అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు వెంటనే ట్రక్ షీట్ జనరేట్ చేసి తక్షణమై ధాన్యాన్ని రైస్ మిల్లులకు చేర్చేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.భీమడోలు : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతుల ఇబ్బందులను తెలుసుకునేందుకు జెసి ధాత్రిరెడ్డి శనివారం భీమడోలు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లపై ధాన్యం ఆరబెట్టి భద్రపరిచే ఏర్పాట్లలో ఉన్న రైతులతో మాట్లాడారు. ఇతర వివరాలను వ్యవసాయ అధికారి ఉషారాణి జెసి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో రైతులను ఆదుకునే క్రమంలో రైతుల అవసరాలకు సరిపోయే విధంగా టార్పాలిన్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరబెట్టిన ధాన్యంలో తేమ శాతం నిర్ణీత ప్రమాణాలకు మించి ఒకటి రెండు శాతం అదనంగా ఉన్నప్పటికీ మిల్లులకు తరలించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇవే వర్షాలు ఆదివారం కూడా కొనసాగితే రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు రామలక్ష్మి, రూపా దేవి, ఫణికుమార్ పాల్గొన్నారు.ఉంగుటూరు : వర్షాల కారణంగా ధాన్యం తడిచిపోకుండా రైతులకు టార్పాలిన్లు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు. తుపాన్ కారణంగా జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను పరిశీలించి పరిష్కరించే ఉద్దేశంతో జెసి ధాత్రిరెడ్డి శనివారం ఉంగుటూరు మండలంలో పలు గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించి రైతులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోపీనాథపట్నంలోని పలువురు రైతులను కలిసి జెసి మాట్లాడారు. రైతులు తమకు దగ్గరలోని రైస్ మిల్లుకు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చన్నారు. హమాలీలు, రవాణా, రైస్ మిల్లర్లతో ఏదైనా సమస్యలు ఏర్పడితే దగ్గరలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారుల దృష్టికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 18004256453కి ఫోన్ చేసి తెలియజేస్తే పరిష్కరిస్తారన్నారు. జెసితో పాటు తహశీల్దార్ పూర్ణప్రసాద్, రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ఆదిత్య డిగ్రీ కళాశాలకు న్యాక్ బి గ్రేడ్

## చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి వెల్లడి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 18,19 తేదీలలో న్యాక్ పీర్ టీమ్ వారు సందర్శించి, దేశ వ్యాప్తంగా కళాశాలలో నాణ్యత ప్రమాణాల కు ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడియేషన్ కౌన్సిల్ (న్యాక్) వారు ఆదిత్య డిగ్రీ కళాశాల రాజమండ్రికి బిగ్రేడ్ ఇచ్చినట్లుగా ప్రకటించారని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.ఎన్. శేషారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ప్రవేటు కళాశాలలో మొదటి న్యాక్ బిం గ్రేడ్ పొందిన ఏకైక కాలేజిగా ఆదిత రాజమండ్రి గుర్తింపు పొందడం అనందంగా ఉంది అని ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా.ఎన్. సుగుణా రెడ్డి కలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాల ల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ సి.హెచ్. ఫణికుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి.డి.వి. ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కూడా తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.

## భక్త జన సందోహంతో కిటకిటలాడుతున్న


# కొవ్వూరు వారిహి అమ్మవారి పీఠం



**కాకినాడరూరల్ విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం పరిధి కొవ్వూరు గ్రామంలో ఇటీవల కాలంగా వెలిసిన వారాహి అమ్మ వారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలి రావడంతో కొవ్వూరు గ్రామం ప్రసిద్ధ పీఠం గా మారింది.ఈ గ్రామానికి చెందిన లక్ష్మి ప్రసన్న వారాహి అమ్మవారికి ఆలయనిర్మాణం చేపట్టి నిత్య హెూమాలు, పూజలు నిర్వహించడం జరుగుతుంది. కార్తీక మాసం పంచమి పర్వదినం సందర్భంగా సుమారు 10 వేల మంది భక్తులు వారాహి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన ప్రతీ భక్తుడికి అన్న వితరణ చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రతీ రోజు కూడా అమ్మవారి దర్శనం అనంతరం అమ్మ వారి ప్రసాదం స్వీకరించ కుండా భక్తులు తిరిగి వెళ్ళరు. గంటల కొద్ది సమయం పట్టినా భక్తితో భక్తులు ఎదురు చూస్తూ ఉంటారు. ఈ సందర్భంగా వారాహి పీఠం ఉపాసకురాలు లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వారణాసి లో మాత్రమే కొలివై ఉన్న వారాహి అమ్మవారు లోక కళ్యాణం కోసం కొవ్వూరు లో వెలిశారని తెలిపారు. భక్తులు, దాతల సహకారం తో అన్నదానం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# ఈ అవార్డు ఎంతో బాధ్యతనిచ్చింది






## డాక్టర్ బిహెచ్ పిఎస్ వీర్రాజు

**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో 2023-24 సంవత్సరానికి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ సంస్థ మొత్తం వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్, వైద్యుల వారి ప్రతిభ గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్సెలెంట్ అవార్డ్ అందుకోవడం తనకు ఎంతగానో బాధ్యతలను పెంచిందని డాక్టర్ బిహెచ్ పిఎస్ వీర్రాజు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ పార్క్ హయాత్ హెూటల్లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా వీర్రాజు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం నాగమల్లి తోట సెంటర్లో ఉన్న టీం హాస్పిటల్లో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ అవార్డ్ అందుకోవడం కన్నా తమ ఆసుపత్రుల్లో వైద్యం అందుకుని ఆరోగ్యవంతులుగా వారి వారి ఇళ్లకు వెళ్ళడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ అవార్డ్ సూర్య గ్లోబల్ ఆసుపత్రి, టీం ఆసుపత్రిలలో తాను పడిన కష్టానికి ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు అందుకున్న బాధ్యతతో నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించస్తానని డాక్టర్ వీర్రాజు తెలిపారు.

## గృహ నిర్మాణదారులకు

# శుభవార్త

**డిసెంబర్ 15 లోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి**

**రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :**

రామచంద్రపురం నియోజ క వర్గంలో నూతనంగా గృహ నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు శుభవార్త. ప్రభుత్వము ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము మళ్లీ ప్రారంభించింది.ఈ పథకానికి సంబం ధించి లబ్ధిదారులు పూరి పాకలో గాని, పెంకుటిల్లు గాని లేదా అద్దె ఇంట్లో ఉంటూ సొంత స్థలం కలిగి ఉన్నవారు,ఇంటి పునాదులు,బేస్మెంట్లు మొదలుపెట్టి పూర్తి చేసిన వారు ఈ పథకానికి అర్హులు. పైన పేర్కొన్న అర్హతలు కలిగి ఉన్నవారు వారి రేషన్ కార్డ్ జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జెరాక్స్,బ్యాంక్ అకౌంట్,ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రములు, పొజిషన్ సర్టిఫికెట్ తీసుకుని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో గాని, లేదా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గానీ ఆన్లైన్ లో లబ్ధిదారుల పేరు, వివరాలు డిసెంబర్ 15 తేదీలోగా నమోదు చేయించు కోవాలని తెలియ జేయడమైనది .అర్హులైన లబ్ధిదారులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీమ్ ని ఉపయోగించుకో వలసిందిగా రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## తాపేశ్వరం శ్రీ చైతన్యలో అలరించిన

# ఫుడ్ ఫెస్టివల్

**విద్యార్థులచే సోషల్ వీక్ యాక్టివిటీస్**




**మండపేట, విశ్వం వాయిస్ :** తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్లో సోషల్ వీక్ యాక్టివిటీస్ లో భాగంగా ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు వివిధ రాష్ట్రాల ఆహారపు అలవాట్లకు సంబంధించిన ఆహార పదార్థాలను ప్రదర్శన చేశారు. విద్యార్థులలో సొసైటీ కి సంబంధించిన అన్ని విష యాలపై పూర్తి అవగాహన పెంపొందించ డానికి ఈ సోషల్ వీక్ నిర్వ హించడం జరుగుతుందని రీజినల్ ఇన్చార్జి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆహార పదార్థాలలో ఎంతెంత పోషక విలువలు వున్నాయో వివరిం చారు. వాటి వలన ఎలాంటి ప్రయోజనాలు శరీరానికి కలుగు తాయి అనే అంశాలు విద్యార్థులకు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జ్ ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అగస్తేశ్వర స్వామి
# అమావాస్య పురస్కరించుకుని స్వామికి అన్నాభిషేకం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారికి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామికి అన్నాభిషేకం కెవిఆర్ హాస్పిటల్ అధినేత శ్రీ కోట వెంకటరమణమూర్తి వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ, చెరుకుపల్లి గణేష్ శర్మ బ్రహ్మత్వంలో,చీమల కొండ వినోద్ శర్మ, మద్దిరాల శ్రీనివాస దత్తు,ఆలయ అర్చకులు కొత్తలంక ఎర్రయ్య శాస్త్రి, స్వామి వారికి రుద్రాభిషేకము అన్నాభిషేకాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, స్వామి వారికి అభిషేకించిన అన్నాన్ని అన్నప్రసాదంగా భక్తులకి అందించడం జరిగినది.



## కార్తీక మాసం ఆఖరి వారం సందర్భంగా సంగమేశ్వరాలయంలో
# శాంతి కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహా అన్నదానం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని సంగమేశ్వరాలయంలో కార్తీక మాసం ఆఖరి వారం సందర్భంగా వేద పండితుల చేత స్వామివారికి శాంతి కల్యాణం జరిగినది. స్థిరవారం పొద్దుట సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. తదుపరి మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో చుట్టుపక్కల గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొన్నారు. తదుపరి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని సేకరించారు .



# మైనారిటీ వెల్ఫేర్ అడ్వైజర్‌గా బాధ్యతలు స్వీకరించిన షరీఫ్

**మండపేట నుండి తరలి వెళ్లిన ముస్లిం మైనార్టీ నాయకులు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లో మైనారిటీ వెల్ఫేర్ అడ్వైజర్ గా (క్యాబినెట్ ర్యాంక్) నియమితులైన ఎం.ఏ. అహ్మద్ షరీఫ్ అమరావతి లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండపేట నుండి ముస్లింలు తరలి వెళ్ళారు. మండపేట అబ్దుల్ కలామ్ ఆజాద్ ట్రస్ట్ చైర్మన్ షేక్ మౌలానా ఆద్వర్యంలో తరలి వెళ్ళారు. తెలుగు దేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మైనారిటీ సలహాదారుగా నియమితులైన యం.ఏ.అహ్మద్ షరీఫ్ గతంలో శాసనమండలి చైర్మన్ గా ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం రాజధాని అమరావతికి ప్రాణం పోసి తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్,పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు, టీడీపీ నూర్బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్,తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిషేక్ మౌలానా,జిల్లా నూర్ బాషా సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, వక్ఫ్ బోర్డు మాజీ సభ్యులు ఎండి జఫార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలి

**ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవీ) డిమాండ్ చేశారు. రాయవరం మండలం పసలపూడిలో జరుగుతున్న యూటీఎఫ్ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించేలోగా ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గత పీఆర్సీకి సంబంధించి, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.22వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉండగా, వాటికి సంబంధించి బడ్జెట్‌లో ఏ విధమైన ప్రతిపాదనలు చేయక పోవడం దారుణమన్నారు. వీటి చెల్లింపుకు సరైన షెడ్యూల్‌ను ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీతో చర్చించి వెంటనే ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. గత ఆరున్నరేళ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నియమించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీఎస్సీ రోడ్డు మ్యాప్ వేయాలని, సిలబస్ ప్రకటించాలని ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. రాష్ట్రంలో 16,467 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. 117 జీవోను రద్దు చేసి, ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేస్తే భర్తీ చేయాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. రాబోవు విద్యా సంవత్సరం ముందుగానే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. అలాగే 117 జీవోను రద్దు చేసి, ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.



**'అపార్'మైన భారం:**

అపార్ నమోదు ఉపాధ్యాలపై అపార్‌మెన భారం మోపుతుందని, ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నట్లు తెలిపారు. అపార్‌ను నిమిషాలు, గంటల్లో పూర్తి చేయమని ఒత్తిడి తేవడం సమంజసం కాదన్నారు. అపార్ నమోదు సమయాన్ని పెంచాలని, అపార్ నమోదు ప్రక్రియను సరళతరం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. అలాగే ఉపాధ్యాయులపై ఇప్పటికే ఉన్న యాప్‌ల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి సూచించామన్నారు. ఉపాధ్యాయ పనిదినాలకు నష్టం లేకుండా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. కేవలం ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన అప్పుల కోసం అనివార్య పరిస్థితుల్లో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఆయన వెంట యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న లేపాక్షి గాంధీ శిల్ప బజార్ ఎగ్జిబిషన్

- వందకు పైగా స్టాల్స్‌తో నవంబర్ 22న ఎగ్జిబిషన్ ప్రారంభం.. - ఇప్పటివరకు 40 వేల మందికి పైగా ప్రజలు సందర్శించారు ..
- డిసెంబర్ 1 వరకు హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన.. - ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం. విశ్వ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ మేరీస్ స్టెల్లా ఆడిటోరియం, పంట కాల్వ రోడ్డులో నవంబర్ 22వ తేదీన అట్టహాసంగా ప్రారంభమైన లేపాక్షి గాంధీ శిల్ప బజార్ ఎగ్జిబిషన్ రేపటితో (డిసెంబర్ 1) ముగియనుందని ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం. విశ్వ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీ శిల్పబజార్‌లో డిసెంబర్ ఒకటో తేదీ వరకు హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ప్రదర్శన ద్వారా ఇప్పటివరకు (9రోజులపాటు) రూ.60 లక్షలకు పైగా విక్రయాలు జరగ్గా.. సుమారు 40 వేలమందికి పైగా ప్రజలు సందర్శించారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తక ళాకారులు తమ కళానైపుణ్యంతో తయారుచేసిన ఉత్పత్తులను 100కి పైగా స్టాల్స్ ద్వారా ప్రదర్శనకు ఉంచారని చెప్పారు. ప్రతి ఏడాది ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఈ సంవత్సరం అమ్మకాలు ఎక్కువ జరిగాయన్నారు. విజయవాడ నగరవాసులకు మరింత వన్నె తెచ్చే



టెక్స్ టైల్స్, బెంబూ స్టోన్స్, ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, బాటిక్ ప్రింట్స్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకోవాలని విశ్వ ప్రకటన ద్వారా కోరారు.

# పరంజ్యోతి ఆశయ సాధన పోరాటాలు ముమ్మరం చేద్దాం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** గుర్రాల పరంజ్యోతి 19వ వర్ధంతి సభలో వక్తల పిలుపు నిచ్చారు.సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎం.దుర్గాప్రసాద్ రామచంద్రపురం చెనికాని రామారావు భవన్లో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జె సత్తిబాబు అధ్యక్షతన కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి 19వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా కామ్రేడ్ పరంజ్యోతి అన్న చిత్రపటానికి వక్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.ఈ సభలో ముఖ్య వక్తలుగా హాజరైన సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎం.దుర్గాప్రసాద్, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జే.వెంకటేశ్వర్లు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఆర్.రఘువులు తదితరు మాట్లాడుతూ కామ్రేడ్ పరంజ్యోతి పీడిత ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు సాగించారని,కూలీ రేట్లు,భూ పంపిణీ, దళితులపై దాడులు దౌర్జాలకు వ్యతిరేకంగా



అనేక పోరాటాల సాగించారని, పేద ప్రజల పట్ల ఎంతో గౌరవంతో మెలిగారని, అనేక విజయాలు సాధించారని,ఒక నిబద్ధతగల విప్లవ కమ్యూనిస్టుగా పేరు పొందారని అలాంటి ఆదర్శ కమ్యూనిస్టు ని ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో పోరాటాలు ముమ్మరం చేయాలని ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దళితులపై మతం పేరుతో రిజర్వేషన్ పేరుతో పాశ్వికంగా అనిసివేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే.ప్రసన్న,సత్తిబాబు మరియు సంఘ సభ్యులు జె.సత్యవేణి, మడికి దుర్గారావు,పి. గురుమూర్తి, డి.ప్రసాద్, డి.మనోజ్,గణేష్ రాజు,రాంబాబు కే. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు హెచ్చరిక

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను




గురించి అడిగి తెలుసుకున్నారు. సత్వరమే వాటికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని వారికి సీఎం స్పష్టం చేశారు. వినతులుపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని అధికారులను సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## అంధుల పాఠశాలలో
# ఉచిత వైద్య శిబిరం

**డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఉత్తర్వులు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఉత్తర్వులమేరకు మండపేట అందుల పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండపేట తర్వానిపేటలో ప్రభుత్వ అంధుల పాఠశాలలో వైద్య సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలమూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండపేట ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్యులు డాక్టర్ సూరంపూడి సత్య నారాయణ విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిగా విద్యార్థుల్లో ఒక విద్యార్థినికి కంటి చూపు మెరుగవుతుందని డాక్టర్ సత్య నారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్జ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయ చట్టపరంగా అవసరమైన సేవలను అందజేస్తానని ఈ సందర్భంగా చెప్పారు. విద్యార్థినిలు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులందరు కలసి జడ్జ్ ప్రవీణ్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు కోర్ట్ పి ఎల్ వి ఎస్, కోర్టు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల బంగారు భవిష్యత్‌కే మెగా పీటీఎం

- తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయండి
- సమగ్ర శిక్షా ఏఎంవో రాంబాబు

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు పాఠశాలల వైపు అడుగులు వేసే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు పిలుపునిచ్చారు. మండలంలోని సోమేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం రాయి దయామణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాఫ్ సమావేశంలో ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ ఈ నెల 7న మెగా తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాన్ని ఉత్సవ వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,583 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల్ని ఏర్పాటు చేశా



మన్నారు. పిల్లల బలాలు, బలహీనతలపై చర్చించుకునేందుకు, తద్వారా విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, వారి ఉపన్యాసాల ద్వారా పిల్లల్లో ప్రేరణ కలిగించేలా చూడాల న్నారు. విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీ లు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించాలని సూచించారు. సహఫంక్తి భోజ నాలు ఏర్పాటు చేయాలన్నారు.

# శంఖవరం మండల పరిషత్తు సమావేశం వాయిదా

**ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అలక్ష్యం**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ అనే ఏక వాక్యం ఏకైక అజెండాతో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించ తలపెట్టిన శంఖవరం మండల ప్రజా పరిషత్తు సర్వ సభ్య సమావేశం తాత్కాలికంగా వాయిదా పడింది. వర్షం ఆపై సమావేశానికి హాజరైన ఎంపీటీసీ సభ్యుల్లో నాలుగింట మూడొంతుల మంది కూడా హాజరు కాక (కోరం సరిపోక) పోవడంతో సమావేశాన్ని విధిగా తాత్కాలికంగా వాయిదా వేయాల్సి వచ్చింది. దీనికి తోడు మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత గుర్రాజు (రాజబాబు) తన వ్యక్తిగత పర్యటనలవల్ల సమావేశానికి హాజరు కాలేకపోయారు. హాజరు కావాలని మండల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు ఆహ్వానాలు అందాయి. ఉదయం నుంచి కురుస్తున్న వర్షపు జల్లులు మధ్యాహ్నానికి ఆగిపోయినప్పటికీ కూడా ఆహ్వానితులు సకాలానికి హాజరు కాలేదు. దీంతో సమావేశం వాయిదా పడింది.

# ముదునూరి ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు వనభోజనం

- దివ్యాంగులతో కలిసి వనభోజనం చేసిన ముదునూరి
- త్వరలో మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు.

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కార్తీక మాసంలో కులాల వారీగా వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం చూస్తున్నాం.కానీ దానికి భిన్నంగా ప్రత్తిపాడు వైసిపి నేత మురళీ కృష్ణంరాజు మానసిక దివ్యాంగులకు, దివ్యాంగులకు వనభోజనాలు ఏర్పాటు



చేసి తాను కూడా వారితో కలిసి భోజనం చేసి వారితో ఆప్యాయంగా గడిపారు. వివరాల్లోకి వెళితే ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం గ్రామంలో గల శాంతి వర్ధన ప్రత్యేక వికలాంగుల ఆశ్రమ పాఠశాల నందు పలువురు మానసిక వికలాంగులు, దివ్యాంగులు ఆశ్రమం పొందుచున్నారు. నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి శుక్రవారం కార్తీకమాసం పురస్కరించుకుని దివ్యాంగులకు వనభోజనాలు ఏర్పాటు చేశారు. మురళీకృష్ణంరాజు వారితో కలిసి భోజనం చేసి, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముదునూరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మానసిక వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ఆదరణ చూపాలని, ఈ అవకాశం దేవుడిచ్చిన వరంగా భావిస్తానని,పిల్లల మానసిక వికాసానికి కృషి చేస్తున్న శాంతి వర్ధిని సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు.త్వరలోనే ముదునూరి మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని, ఈ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల కష్టాల్లో



పాలుపంచుకుని వారికి అండగా నిలుస్తానని తెలిపారు.ఇటీవల నియోజకవర్గంలో ముదునూరి చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలపే కార్యకర్తలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి అప్పారావు, దడాల సతీష్, బొబ్బిలి వెంకన్న, తాటిపాక కృష్ణ,రాయుడు రాజు, ఈగల రాఘవ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డిపో గ్యారేజీ ఆవరణలో కండక్టర్ ఎస్ వి ఎస్ ఎన్ రాజు ఉద్యోగ విరమణ సన్మాన సభా కార్యక్రమమును శనివారం ఎంప్లాయిస్ యూనియన్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బివి రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్ష, కార్యదర్శులు నానిబాబు,యు బి ఎం కుమార్ మాట్లాడుతూ రాజు గత 36 సంవత్సరములుగా కండక్టర్గా అంకిత భావంతో క్రమశిక్షణతో పనిచేసి ఉత్తమ కండక్టర్గా అనేకసార్లు అవార్డులు తీసుకున్నారని రాజు సేవలు మరువలేనని ఆయన కొనియాడారు. అనంతరం రాజు, త్రిపురసుందరి దంపతులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జీవి రామారావు, రాజేశ్వరరావు, వీర్రాజు, త్రిమూర్తులు,రుక్మిణి,గంగ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారాముల మందిరంలో మహా దీపాలంకరణ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర దేవాలయంలో కార్తీక మాసం ఆఖరి వారం సందర్భంగా మహా దీపాలంకరణ జరిగింది. ఈ దీపాలంకరణలో భక్తులు ఓంకారం, స్వస్తిక్, శివలింగం రూపంలో దీపాలను అలంకరించి దీపాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు


విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
ఆదివారం 1/డిసెంబర్/2024
www.viswamvoice.com



## మినర్వా విద్యా సంస్థల ఎన్సిసి విద్యార్థులచే ఎయిడ్స్ అవగాహన ర్యాలీ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు మినర్వా కళాశాల జూనియర్ మరియు సీనియర్ విభాగ ఎన్సిసి విద్యార్థులు, సామాజిక సేవ మరియు సమాజాభివృద్ధిలో భాగంగా డిసెంబర్ 1 వరల్డ్ ఎయిడ్స్ డేని పురస్కరించుకుని ప్రత్తిపాడు గ్రామ పురవీధుల్లో ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మినర్వా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.హరిబాబు జెండా ఊపి ప్రారంభించారు. సీనియర్ విభాగం ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ జి జి సత్యనారాయణ ఎన్సిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది ఎన్సీసీ విద్యార్థులు, కళాశాల ఎన్సిసి అధికారులు లెఫ్టినెంట్ జి జి సత్యనారాయణ,థర్డ్ ఆఫీసర్ ఎన్ రవికుమార్, లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యశాల 'సంఘటన పర్వ్ -2024'



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ హెూటల్ ఇంద్రప్రస్తాలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యశాల "సంఘటన పర్వ్ – 2024" (రాష్ట్ర స్థాయి వర్క్ షాప్) కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు,రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, బిజెపి జాతీయ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎంపీ శ్రీ డాక్టర్ కె.లక్ష్మణ్, జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ శివ ప్రకాష్ జీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోము వీర్రాజు, ఆంధ్రప్రదేశ్ రిటర్నింగ్ అధికారి పాకా వెంకట సత్యనారాయణ,బిజెపి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి

### సర్వశిక్ష అభియాన్ జేఏసీ

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** సర్వశిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది , సి ఆర్ పి లు, ఎం ఆర్ పి లు తదితర ఉద్యోగులు అందరికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఎచ్ ఆర్ పాలసీ వర్తింప చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ ఒప్పంధాలను అమలు చేయాలని సర్వశిక్ష అభియాన్ జేఏసీ డిమాండ్ చేయడం జరిగింది. శనివారం



నాడు చింతూరు నాలుగు మండలాల్లో వున్న కేజీబీవీ, సిబ్బంది, సి ఆర్ పి లతో లను కలసి కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ జేఏసీ రాష్ట్ర చెర్మన్ ఎ వి నాగేశ్వరావు, సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర జేఏసీ చెర్మన్ కాంతారావు,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్ లో పనిచేస్తున్న సిబ్బంది కి సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం లో వున్న అధికారులు 16 రకాల డిమాండ్స్ పెట్టి ఒత్తిడి తీసుకొచ్చినప్పుడు పరిష్కారం చేస్తామని మినిట్స్ రూపంలో లో



ఒప్పందాలు చేసుకోవడం జరిగింది అని అన్నారు. అందులో సమ్మె వేతనాలు మాత్రం వేయడం జరిగింది అని, మిగతా ఒప్పందాలు కూడ అమలు చేయాలని అన్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా, సమ్మె సందర్భంగా అధికారం లోకి వస్తే న్యాయం చేస్తామని, సమస్యలు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కాని ఇప్పుడు రాష్టం లో అధికారంలో కి వచ్చిన తర్వాత రాష్ట్రం అప్పుల్లో ఉందని సోది చెప్తున్నారని విమర్శించారు. ఉన్నత న్యాయస్థానాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయడానికి, ఎచ్ ఆర్ పాలసీ అమలు కోసం కమిటీ వేయాలని, సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో జేఏసీ గా ఇచ్చే పిలుపులలో ఐక్యంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## విజయ హాస్పిటల్ ప్రారంభోత్సవం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టణంలో ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు నూతనంగా నిర్మించిన విజయ హాస్పిటల్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి, శాసనమండలి సభ్యులు యనమల రామకృష్ణుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ప్రతిపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు విచ్చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఏజెన్సీ ముఖ ద్వారమైన ఏలేశ్వరంలో డాక్టర్ విజయబాబు చాలా సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నారని ఇప్పుడు అత్యాధునిక పరికరాలతో మరింత పట్టణ ప్రాంతంలో ఉన్న ఆస్పత్రికి దీటుగా ఇక్కడ నూతన పరికరాలతో నిర్మించడం జరిగిందని వారన్నారు.అనంతరం వైద్యులు విజయ బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో పట్టణాలు దీటుగా వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మీసాల రాజు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయతీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య,మూదీ నారాయణస్వామి,బొద్దిరెడ్డి గోపి తదితర ఎన్ డి ఏ కూటమి నాయకులు, పలువురు వైద్యులు,పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌రహిత సమాజం కోసం కృషి చేయాలి

### డాక్టర్ యం.సాయి కిషోర్





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని స్థానిక చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ సాయి కిషోర్ సూచించారు. కళాశాల విద్య డైరెక్టరేట్ వారి ఉత్తర్వుల మేరకు చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా విభాగం, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సు లో సాయి కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి ఆరోగ్యకరమైన సమాజం ఎంతో అవసరమన్నారు. ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడంలో యువత పాత్ర కీలకమన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్నమాణిక్యం మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు, అవగాహనతో మాత్రమే ఎయిడ్స్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులను అరికట్టవచ్చన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్.. ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ఎయిడ్స్ పట్ల సామజిక స్పృహ కల్పించడం ద్వారా సమాజంలో ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. రసాయనిక శాస్త్ర విభాగాధిపతి కె.శకుంతల మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు సమాజాన్ని మేల్కొల్పడానికి దోహద పడతాయన్నారు. ఎయిడ్స్ వ్యాధి అవగాహన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తృత్వం, పెయింటింగ్, రంగోలి, పోస్టర్ మేకింగ్, ఫేస్ పెయింటింగ్ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు,మెమెంటోలు అంద జేశారు. అనంతరం ముఖ్య అతిధి డాక్టర్.సాయి కిషోర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకటరావు,జి. హారతి, కె. శైలజ, కె. శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, ఎన్. రమేష్, పి. సుభద్ర, బి. సంగంనాయుడు, వి. శీనయ్య తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద

## మహా గొప్ప అన్నదానం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో పుష్కర కాలువ గట్టుపై వెలిసిన శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ 8వ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో సుమారు 4000 మందికి పైగా భారీ కార్తీక అన్న సమారాధన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు సురేష్ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాయకుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు, సర్పంచ్, బుద్ధ సూర్య ప్రకాష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ సంఘ అధ్యక్షులు బుద్ధ ఈశ్వరరావు, యువ నాయకుడు బుద్ధ కృష్ణబాబు,శిలపరశెట్టి వెంకన్న బాబు తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ కోడెల మురళితోపాటు కమిటీ సభ్యులని గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ సంఘ అధ్యక్షుడు బుద్ధ ఈశ్వరరావు, యువ నాయకుడు బుద్ధ కృష్ణంరాజు అభినందించారు.ఈ కార్యక్రమంలో భీశెట్టి ఈశ్వర అబ్బాయి,భీశెట్టి వీరరాఘవ,కాళ్ల రామకృష్ణ,కరణం రాజారావు, ఆలయ కమిటీ చైర్మన్ కోడెల మురళీ కృష్ణ,కమిటీ సభ్యులు కోడెల దుర్గ,ఆళ్ల బుల్లబ్బాయి, ఆడారి వీరబాబు, ఆళ్ల శ్రీను,మళ్ళ పార్వతి, బుద్ధ నానాజీ, సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు, వేగి వీరబాబు,గ్రామంలో ఉన్న అన్ని దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## జేఎన్టీయూలో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన జి.మోహన్‌రెడ్డి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం యుసిఇకె మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో వర్క్షాప్ ఆర్టిజన్గా విధులు నిర్వర్తిస్తున్న జి. మోహన్‌రెడ్డి స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం పిజి బ్లాక్ సెమినార్ హాలు నందు యుసిఇకె ప్రిన్సిపాల్ మరియు జెఎన్ యుకె నాన్ టీచింగ్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎ. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాధ్ అతిథిగా హాజరయ్యారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా జెఎన్ యుకె నాన్ టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు, సెక్రటరీ పి.సత్తిబాబులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ వర్క్షాప్ ఆర్టిజన్ విధులు నిర్వర్తిస్తూ స్వచ్ఛంధ పదవీ విరమణ చేస్తున్న జి.మోహన్ రెడ్డి జెఎన్ యుకెలో ఒక భాగమై



యూనివర్శిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారన్నారు. స్వచ్ఛంధ పదవీ విరమణ చేయడం బాధాకరమైన ప్పటికీ ఆయన ఆకాంక్షలు నెరవేరేలా భగవంతుడిని ప్రార్థిస్తున్నాన న్నారు. జి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తాను 1991లో జెఎన్ యుకెలో ఉద్యోగిగా చేర డం జరిగిందని, అప్పటి నుండి ఇప్పటివరకు కన్న తల్లి వద్ద ఉన్నట్లే ఇక్కడ ఉన్నానన్నారు. ఉద్యోగ విధుల్లో భాగంగా తనకు సహకరించిన బోధన మరియు బోధనేతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జి.మోహన్రెడ్డి దంపతులను అధికారులు శాలువాతో సత్కరించి అభినంద నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ ఎం. కుమార స్వామి, మాజీ ఉప కులపతి ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి. లింగరాజు, జెఎన్ యుకె నాన్ టీచింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, జి.మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 వేలు ఆర్థిక సాయం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని అప్పన్నపాలెం గ్రామంలో గంట సత్యనారాయణ కుమారుడు సంజు తీవ్ర క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు.వీరిది నిరుపేద కుటుంబం. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. తాను ఇదే వ్యాధితో మూడు సంవత్సరాలుగా బాధ పడుతున్నాడు. వీరు తిప్పని హాస్పిటల్ లేదు వైద్యం కోసం చూపించని డాక్టర్స్ లేరు.విళ్ళ దగ్గర ఉన్న డబ్బులు అయిపోవడం జరిగింది. దాతలు సహకారం కోసం ఎదురుచూస్తున్నా తరుణంలో ఈ విషయం తెలుసుకున్న తన పదో తరగతి మిత్రులు,సి.రాయవరం కాలనీ వాసులు కలిపి 38 వేలు సేకరించడం జరిగింది.దానికి అదనంగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్




వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు 12 వేలు రూపాయలు తన సొంత డబ్బులు కలిపి మొత్తం 50 వేలు రూపాయలు హీరో అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు సందర్భంగా ఆ కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు నూకరాజు, గ్రామ యువత ఈపు రాము,శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు లోవ స్వరూప్, మారేటి సింహాద్రి, యనమల నాగదుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి 15వ వార్డ్ కౌన్సిలర్ సుంకర రాంబాబు అనుచరులతో కలిసి బైక్ ర్యాలీ

### వైసీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభంను కలిసిన సుంకర రాంబాబు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో 15వ వార్డ్ కౌన్సిలర్, వైసీపీ నాయకులు సుంకర హైమావతి రాంబాబు తన అనుచరులతో కలిసి శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకర హైమావతి రాంబాబు మాట్లాడుతూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్ నుండి కిర్లంపూడి వరకు సుమారు 100మంది అనుచరులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం వైసీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలవడం




జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకోరాడ రాజు, పోతుల రాజు, తాళ్లపూడి వీరబాబు, పెకేటి ప్రకాశం, రెడ్డి బాబులు, వంగలపూడి రమణ, లోగీస్ వీరబాబు, మజ్జి ప్రకాష్, ఎస్.సత్తిబాబు, ఎన్ దుర్గాప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామికి బత్తుల ప్రత్యేక పూజలు




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కాపవరం శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామిని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కార్తీకమాసం సందర్భంగా అర్చకులు కాళ్లకూరి సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో మహా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బల రామకృష్ణ శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బత్తులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల రాము, బదిరెడ్డి దొర, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



### నైరుతి బంగాళాఖాతంలో
## 'ఫెంగల్ ' తుపాన్
### తీరాన్ని తాకిన 'ఫెంగల్' తుపాన్
### పూర్తిగా తీరం దాటడానికి మరికొంత సమయం

తమిళనాడు–పుదుచ్చేరి తీరాల దగ్గర కారైకాల్ మరియు మహాబలి పురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం రేపు దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలుఆకస్మిక వరదల పట్ల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



### నిరాడంబరంగా ఆత్మీయుల సమక్షంలో
# చల్లా శంకరరావు జన్మదిన వేడుకలు







**- శుభాకాంక్షలు తెలిపిన బ్యాంక్ డ్కెరెక్టర్లు,**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దిఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చ్కెర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లా శంకర్రావు జన్మదిన వేడుకలు శనివారం నిరాడం బరంగా జరిగాయి. ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ డ్కెరెక్టర్లు,అధికారులు,సిబ్బంది స్థానిక జె.ఎన్ రోడ్‌లో ఉన్న ఆయన నివాసానికి విచ్చేసి చల్లాకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆర్యాపురం బ్యాంక్ డ్కెరెక్టర్ల బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆర్యాపురం బ్యాంక్‌ను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు అవసరమైన కృషిచేస్తానని వెల్లడించారు.బడుగు, బలహీన వర్గాలకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేసి వారి అండగా నిలబడటంతో పాటు బ్యాంకు ఖతాదారుల ప్రయోజ నాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేసేందుకు వచ్చిన ఆర్యాపురం బ్యాంక్ డ్కెరెక్టర్లు, అధికారులు, సిబ్బంది, మాజీ డ్కెరెక్టర్లు, టీడీపీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు, ఆర్యాపురం బ్యాంక్ ఖాతాదారులు తమ ఆదరాభి మానాలను ఇలాగే కొనసాగించాలని కోరారు.బ్యాంక్ వైస్ చ్కెర్మన్ పోలాకి పరమేష్, డ్కెరెక్టర్లు యెనుముల రంగబాబు, యర్రమోతు ధర్మరాజు,పిల్లి శ్యామ్‌కుమార్, బుడ్డిగ రవి కొండలరావు, పడాల శ్రీను,కప్పల సూర్య ప్రకాష్, ముగిది శ్రీనివాసరావు, నీలపాల సత్య నారాయణ, సింగంపల్లి వెంకట రామకృష్ణ, మాజీ డ్కెరెక్టర్ సూరంపూడి శ్రీహరి, బ్యాంక్ ఇన్‌చార్జ్ సిఇఓ టి.శ్రీనివాసరావు, మేనేజర్లు కె.శివప్రసాద్, సూర్య, అపరాజిత,అ నీల,సిబ్బంది పివివి కుమార్, విశ్వతేజ, మణికుమార్, ఇతర నాయకులు జామి వెంకట రమణమూర్తి, కరక ప్రసాద్, సూరంపూడి జయకృష్ణ, పితాని శ్రీను, సాంబమూర్తి, చీకట్ల సత్యనారాయణ, పలుకు స్కూల్ నిర్వాహకురాలు గంటా కనకదుర్గ విద్యార్థులతో కలిసి వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాజమహేంద్రవరం సిటీ, రూరల్ ఎమ్మె ల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పంతం కొండలరావు తదితరులు ఫోన్ ద్వారా చల్లా శంకరరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

### యు సి ఎఫ్ - వన్ ఆధ్వర్యంలో
## మండలంలో మొదటి క్రిస్మస్ వేడుక





సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పు గోదావరి జిల్లా సీతానగరం యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ – వన్ ఆధ్వర్యంలో డిసెంబర్ మొదటి తారీఖున రఘుదేవపురం టెలిఫోన్ ఎక్స్చేంజి ఎదురుగా గల పెందుర్తి చిన్న వెంకటేశ్వరరావు ఆవరణంలో తొలి క్రిస్మస్ వేడుక సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని యూ సి ఎఫ్ – వన్ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ కొడ మంచిలి ప్రకాష్ బాబు విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొడమంచిలి ప్రకాష్ బాబు మాట్లాడుతూ యు సి ఎఫ్ – వన్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్స రాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రిస్మస్ వేడుకలు డిసెంబర్ నెలఅంతా ఆయా గ్రామాల్లో దైవజనులు,సంఘ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ వేడుకలకు మండల అధికారులు, ఆయా గ్రామాల నాయకులు, సం ఘ విశ్వాసులకు సహక రించాలని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో అధికారులు, నాయ కులు, రైతులు ఆయు రారోగ్యాలతో, అష్టైశ్వ ర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లులాగున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేడు జరిగే తొలి క్రిస్మస్ వేడుకకు సీతానగరం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి క్రిస్టియన్ దైవ సేవకులు, ఆయా విశ్వాసులు, సేవకులు, సేవకురాళ్ళు హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ క్రిస్మస్ వేడుక నందు క్రీస్తు పుట్టుక గురించి దైవ సందేశాన్ని అనుభవజ్ఞులైన దైవ సేవకులు అందిస్తారని అన్నారు.

అలాగే క్రిస్మస్ స్టార్ ను, క్యాండిల్స్ వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు దేశవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదరులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ఏడిద రూబిన్ జాషువా, కొల్లి రాజేష్ కుమార్,మెరిపో సామ్యూల్ కరుణాకర్, కొడమంచిలి ప్రసాద్ బాబు, దాసరి నాగ మాగ్రాజు, చిలకపాటి జాన్ లాజరస్, బంగారపు శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### సూర్యబలిజలకు కులధ్రువీకరణ మంజూరులో
# ఇబ్బందులు తొలగించాలి



**- జస్టిస్ రఘురామనాధకమిటీ సిఫారస్సులు అమలు చేయాలి**
**- ప్రభుత్వానికి రాష్ట్ర సూర్యబలిజ సంఘం విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సూర్య బలిజ సామాజిక వర్గానికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సూర్య బలిజ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగల అనుపమ ఫంక్షన్ హాలులో శనివారం ఆంధ్రప్రదేశ్ సూర్యబలిజ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు మద్దెల కైలాసబాబూ, సంఘం విశాఖ జిల్లా కార్యదర్శి మద్దుల వీరభద్రరావు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి గూదూరి వెంకట కొండల మోహనరావులు మాట్లాడుతూ సూర్యబలిజ సామా జికవర్గం సమస్యలపై ప్రభుత్వం వేసిన రఘురామనాధ కమిటీ సిఫారస్సులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సూర్యబలిజల పోరాటం ఫలితంగా తమ సామాజికవర్గానికి కుల ధ్రువీకరణపత్రాలను సూర్యబలిజ పేరుతో ఇవ్వాలని గత ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందన్నారు. అయితే సూర్యబలిజగా ధ్రువీకరణ పత్రం ఇస్తున్న ప్వటికీ బ్రాకెట్‌లో కళావంతులు, గరికగా పెట్టడం దురదృష్టకరమన్నారు. కులధ్రవీకరణలో కళావంతులు, గరిక పదాలను తొలగించాలని కోరారు. సూర్య బలిజలు దేవాల యాలతో అనుబంధమై ఉంటారని కావునా వారికి దేవాలయాల కమిటీలలో సముచిత స్థానం కల్పిం చాలన్నారు. పేదరికంలో ఉన్న సూర్యబలిజలకు ప్రత్యేకంగా రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. సూర్యబలిజలకు సబంధించి ఇనామ్ భూ ముల సమ స్యలను పరిష్కరించాలన్నారు. సూర్య బలిజల కుల గణన చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్య బలిజలు 2లక్షల జనాభా ఉన్నారని, అయితే ప్రభుత్వం 50వేలగా లెక్క చూపుతుందన్నారు. సూర్యబలిజల కులగణన తమ సంఘం తరపున నిర్వహిస్తామని, ప్రభుత్వం ఆమో దించి, జనాభాప్రాతిపదికన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. సూర్యబలిజ మహిళల ఆర్థికాభివృద్ధికి సబ్సిడీతో కూడిన రుణాలను, సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రఘురామనాధ కమిటీ సిఫారస్సులను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీని నెరవేర్చాలని కోరారు. గత ప్రభుత్వంలో సూర్యబలిజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుచేసిన విధంగానే తమ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆకార్పొరేషన్ ద్వారా సంక్షేమపథకాలను అమలు చేయాలని కోరారు. టిడిపి ఎన్నికల ముందు సాధికార కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని దాని స్థానే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సూర్యబలిజ లు అంతా సమిష్టిగా ఉండి డిమాండ్‌ల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ ఆత్మీయ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి కేశవులు, రాజమండ్రి సంఘం అధ్యక్షులు సరిదే రాయుడు, కార్యదర్శి కెవి సత్య నారాయణ, కోశాధికారి యండమూరి శ్రీనివాసరావు, అడ్వయిజరీ బోర్డు సభ్యులు కెవివి ప్రసాద్, డాక్టర్ కె మురళీమోహన్, కాళే శ్రీనివాస్, సూర్యబలిజ కార్పొరేషన్ మాజీ డ్కెరెక్టర్ కాళే చిన్ని, వివిధ జిల్లాల నుండి ముఖ్యనాయకులు పాల్గొన్నారు

## కొత్త పీఎంపీలు మంచి అనుభవం సంపాదించాలి
### ఫస్ట్ ప్లస్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కళాధర్ రెడ్డి
### మహా పుష్కర వనంలో ఘనంగా కార్తీక వనసమారాధన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) తూర్పు గోదావరి జిల్లా కార్తీక వనసమారాధన, సర్వసభ్య సమా వేశం స్థానిక దివాన్‌చెరువు లో ఉన్న గోదావరి మహాపుష్కర వనంలో శనివారం ఘనంగా జరి గింది. జిల్లా వ్యాప్తంగా వారి కుటుంబ సభ్యులతో హాజరైన కమ్యూనిటీ పారామెడిక్స్ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆడుతూ..పాడుతూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్లా శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి పి.దేవానందం స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా ఫస్ట్ ప్లస్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బిఆర్ కళాధర్ రెడ్డి, డాక్టర్ పవన్ కిశోర్, విశిష్ట అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి విబిటి రాజు, జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, రాష్ట్ర కోశాధికారి ఎస్.వేణు గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు తదితరులు విచ్చేసారు. డాక్టర్ కళాధర్ రెడ్డి మాట్లాడుతూ పీఎంపీ సభ్యులు బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణ పొందాలని,ప్రాథమిక స్థాయి లో మేలైన వైద్యం అందించాలని సూ చించారు. ఈ శిక్షణ జీవితంలో ముందుకు సాగేందుకు చాలా ఉప యోగపడుతుందన్నారు కష్టపడి సబ్జెక్ట్ నేర్చు కోవడం ద్వారా మంచి పిఎంపిలుగా అనుభవం సంపాదించడానికి వీలవుతుందన్నారు. ఇంకా పలువురు అతిథులు మాట్లాడుతూ పిఎంపిలు తమ వృత్తి న్కెపుణ్యం పెంపొందించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, మెళకువలు వివరిం చారు. 50వ వివాహ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సీనియర్ సభ్యులు ఐదుగురికి కుటుంబ సమేతంగా సత్కారం చేసి అభినం దించారు. అనంతరం పిఎంపిలకు ఆత్మీ య విందు ఇచ్చారు. అనం తరం జిల్లాల వారీగా హాజరైన నాయకులకు జ్ఞాపికలు బహూ కరించారు. విబిటి రాజు మెడికల్ క్విజ్ నిర్వ హించారు. కోశాధికారి పి.చిన్ని వందన సమ ర్పణ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు, ఉపా ధ్యక్షులు రహమాన్ ఖాన్, సహాయ కార్యదర్శి ఎ ధనుం జయరావు, మట్టా రమేష్, యు ప్రసాద్ బాబు,ఎ పరమేశ్వరులు, ఎమ్ జయరాం, సిల్వస్టర్, బీవీవీ సత్య నారాయణ, ఎస్కే సుభాన్ లతో పాటు అన్ని మండలాల సభ్యులు హాజరయ్యారు.

# గోకాడ చిట్టిబాబు నుంచి మాకు రక్షణ కల్పించండి

**- పిల్లను ఇవ్వడానికి వచ్చి నా ప్రాణం తీస్తానంటున్నాడు**
**- పోలీసులకు బొమ్మూరు నివాసి వడ్లమూడి కృష్ణబాబు ఫిర్యాదు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పిల్లనిచ్చి పెళ్ళి చేస్తానని వచ్చాడు.నిశ్చితార్థం కూడా చేశారు. తర్వాత మనసు మార్చుకున్నాడు.ఆ అమ్మాయి నన్ను ఇష్టపడు తోందని తెలిసినా ఆమెకు వేరే సంబంధం చూస్తున్నారు.ఆమె నాతోనే జీవితం అంటోంది.కాని ఆమె తండ్రి గోకాడ చిట్టిబాబు కోపంతో రగిలిపోతున్నారు. అతని అనుచరులు మా ఇంటికి వచ్చి దౌర్జన్యం చేసి నన్ను చంపేస్తామని బెదిరిస్తున్నారు.వారి నుంచి నాకూ,నా కుటుంబానికి రక్షణ కల్పించండి అని బొమ్మూరు నివాసి వడ్లమూరి కృష్ణబాబు వేడుకుంటున్నాడు.తన తల్లి నాగలక్ష్మితో కలిసి శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో కృష్ణబాబు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనకు అనకాపల్లి జిల్లా, గొలుకొండ మండలం, ఏజన్సీ, లక్ష్మిపురం కాపురస్తులు గోకాడ చిట్టిబాబు కుమార్తె గోకాడ మౌనిక సురేఖతో ఈ ఏడాది జూన్ 25 వ తేదీన పెద్దల సమక్షంలో పెండ్లిచూపులు జరిగాయి. ఒకరికొకరు నచ్చడంతో అమ్మాయి తల్లిదండ్రులు ఆగస్టు 25న మా యింటికి వచ్చి నిశ్చితార్థం త్వరలో చేసుకోవాలని భావించారు. కానీ తర్వాత వేరే సంబంధాలు చూస్తున్నారని తనకు యిష్టంలేదని ఈ ఏడాది అక్టోబరు 9వతేదీన మౌనిక సురేఖ తను చదువుచున్న హాస్టల్ నుంచి మా యింటికి వచ్చింది. వెంటనే మేమిరువురు బొమ్మూరు పోలీస్ స్టేషన్ పోలీస్ వారిని సంప్రపదించగా తల్లిదండ్రులపై ఫిర్యాదు తీసుకోవడానికి తమ పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాదు. మీరు వివాహం చేసుకుని మా వద్దకు రండి అని సలహా యిచ్చారని,వారి సలహా మేరకు అక్టోబరు 10 న శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో యిరువురి తల్లి దండ్రులు, పెద్దలు లేకుండా తాను ఆమెకు తాళి కట్టి పూదండలు మార్చుకున్నామన్నారు.. విషయం తెలిసిన యిరు వర్గాల పెద్దలు చర్చించుకుని అక్టోబరు 17 వ తేదీన గోకాడ చిట్టిబాబు స్వగృహంలో పెద్దలు, బంధుమిత్రుల సమక్షంలో నిశ్చితార్థం జరిపించారని కృష్ణబాబు తెలిపారు.కొన్ని రోజుల తర్వాత గోకాడ చిట్టిబాబు మా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పెండ్లి సంబంధం రద్దు చేసుకుంటున్నామని చెప్పి నవంబరు 5వ తేదీన యిరువురి పెద్దలు, కె.డి.పేట పోలీసుల సమక్షములో మా ఇద్దరికీ ఇష్టం లేకపోయినా వివాహ రద్దు పత్రం వ్రాయించుకున్నారని చెప్పారు. కాని మౌనిక సురేఖ నన్ను ఇష్టపడుతోందని తెలిసిన ఆమె తండ్రి మా తల్లిదండ్రులకు నవంబరు 20 న ఫోన్ చేసి మా అమ్మాయి బ్యాగు మీ యింటిలో ఉండిపోయింది.

దానిలో బంగారు వస్తువులు ఉన్నాయని మాకు తిరిగి యిచ్చివేయాలని బెదిరించారని,మా వద్ద అమెకు సంబంధించిన ఎటువంటి వస్తువులు గానీ బ్యాగులు కానీ లేవన్నారు. 22 వ తేదీన తాను యింటిలో లేనపుడు 6గురు వ్యక్తులు (4గురు ఆడవారు 2 మగవారు) వచ్చి గోకాడ చిట్టిబాబు పంపించారని దౌర్జన్యంగా మా యింటిలోకి ప్రవేశించి తన తల్లిదండ్రులపై దాడిచేసి యింటిలోని సామానులు చిందరవందర చేసి నష్టం కలిగించి, మీ అబ్బాయి ఎక్కడ కనబడిన చంపేస్తామని బెదిరించారని కృష్ణబాబు ఆవేదన వ్యక్తంచేశారు.గోకాడ చిట్టిబాబు అతని అనుచరులపై తగు చర్యలుతీసుకుని తనకు తానే కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు .ఈ మేరకు బొమ్మూరు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.



## పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు..?

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** ఇప్పటికే కేంద్ర నిఘా వర్గాలు పవన్ను హెచ్చరించినట్లు సమాచారం. ఏపీలో కూటమిప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన కారకుడైన పవన్ను కొందరు టార్గెట్ చేసినట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏ మూల నుంచి అయినా.. ఏ క్షణం అయినా ఆయన ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలుస్తోంది..

## విద్యార్థుల్లో సృజనాత్మకతకు కొదవ లేదు




**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులలో సృజనాత్మకతకు కొదవ లేదని మెరుగైన విద్యా బోధన ద్వారా మంచి ఫలితాలు వస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు అన్నారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంలో ఎఐసిటిఇ సౌజన్యంతో ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ అంశంపై రెండు రోజులుగా నిర్వహిస్తున్న బూట్ కాంప్ శనివారంతో ముగిసింది. ఈ క్యాంప్లో డిఇఒ మాట్లాడుతూ ఈ రెండు రోజుల శిక్షణలో ఉపాధ్యాయులు తాము నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు అందించడంతో గొప్ప విజ్ఞాన వేత్తలుగా తయారు చేయాలని కోరారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
ఆదివారం/01/డిసెంబర్/2024
www.viswamvoice.com





## కార్తీక వన సమారాధనలో
# ఆదివాసి జేఏసీ నాయకులు



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమ హేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం, పారా లీగల్ వాలంటీర్, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామానికి సమీపంలో ఉన్న జీడి మామిడి తోటలో ఇందుకూరు గ్రామ కాపురస్తులు కానూరి రామకృష్ణ భార్య సత్యవతి దంపతులు కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్టు దగ్గర ఘనంగా వన దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు చిన్న,పెద్ద అందరూ కలిసి కార్తీక వన భోజనాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజ మహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంప చోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వ రావు, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమ హేంద్రవరం, మండల న్యాయ సేవాది . కార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, దేవీ పట్నం బీజేపీ మండల అధ్యక్షుడు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, బిజెపి దేవీ పట్నం మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయి రామ్ రెడ్డి, బి.జే.వై.ఎం. దేవీ పట్నం మండల అధ్య క్షుడు నడి పూడి గణపతి రెడ్డి,టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడిపూడి భానుశంకర్ రెడ్డి, కానూరి రామకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామికి
# కంబాల టన్ను బియ్యం విరాళం



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** మండలంలోని కాపవరం శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామికి హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు 45 వేల రూపాయలు విలువచేసే (టన్ను బియ్యాన్ని) విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం కార్తీకమాసం సందర్భంగా కాపవరం శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి వారి ఆలయంలో "మహా అన్న వితరణ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కంబాల శ్రీనివాసరావు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూల మాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ సందర్భంగా కం బాల మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడానికి యావత్తు హిందువుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రతి గ్రామంలో పర్యటిస్తున్నానన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతోనే సాధ్యమని, అందువల్లే తాను భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల రాము, కాళ్లకూరి సుబ్ర మణ్యేశ్వర శర్మ, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కార్తిక దీపోత్సవంలో
# రౌతు దంపతులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శ్రీవెంకటేశ్వర ఆనం కళాకేంద్రం ఆవరణలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం తులసి,ధాత్రి సమేత శ్రీ లక్ష్మీనారాయణ పూజ, కార్తిక దీపోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.నగర ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వహస్తాలతో కార్తిక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్యే,రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు దంపతులు,మాజీ కార్పొరేటర్లు పోలు విజయలక్ష్మి,వాకచర్ల కృష్ణ, కూర్మదాసు ప్రభాకర్, గాడాల శ్రీను తదితరులు కుటుంబాలతో సహా పాల్గొని కార్తిక దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు వాడపల్లి శ్రీనివాసాచార్యులు, కుమారుడు గణపతి ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలో పాల్గొని, కార్తిక దీపాలు వెలిగించిన వారంతా కార్తీక మాస ఫలితం పొంది శ్రీవారి కృపకు పాత్రులవుతారని అర్చకులు ఆశీస్సులు అందచేశారు.



# నేడు ప్రపంచ ఎయిడ్స్ దినం

- రాష్ట్రవ్యాప్తంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు
- హెచ్ఐవీ రోగుల సంఖ్యలో రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్
- బాధితుల్లో అత్యధికులు మహిళలే
- హెచ్ఐవీ/ఎయిడ్స్ రోగులకు పించను, ఉచితంగా మందులు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** హెచ్ఐవీ/ఎయిడ్స్పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఏటా డిసెంబర్ 1న 'ప్రపంచ ఎయిడ్స్ దినం'గా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఒక కొత్త నినాదంతో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంవత్సరం "హక్కుల మార్గాన్ని అనుసరించడం – నా ఆరోగ్యం, నా హక్కు" నేపథ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్లో 2023-24 నాటికి 2,22,338 మంది హెచ్ఐవీ రోగులు 'నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్టీడీ కంట్రోల్ ప్రోగ్రాం' కింద చికిత్స పొందుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బాధితుల్లో మహిళల సంఖ్య సగం కంటే ఎక్కువగా ఉంది. మొత్తం 1,22,124 మంది మహిళలు హెచ్ఐవీ చికిత్స పొందుతున్నారు. పురుషుల సంఖ్య 99,455 కాగా, థర్డ్జెండర్లు 759 మంది. మన రాష్ట్రంలో, 2019-20లో నమోదైన హెచ్ఐవీ రోగుల సంఖ్య 1,92,693 కాగా, 2023-24 నాటికి ఆ సంఖ్య 2,22,338కు, అంటే 15.38% పెరిగింది. వీరిలో 90% మంది 15-49 సంవత్సరాలు మధ్య వయస్సు వారే. దాదాపు 90% మందికి సురక్షితంకాని లైంగిక సంబంధాల కారణంగానే హెచ్ఐవీ సోకుతోంది. గుంటూరు. తూర్పు గోదావరి ,కృష్ణ, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం విస్తృత చర్యలు చేపట్టింది. సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, సూదుల ద్వారా మాదకద్రవ్యాలు తీసుకునే వ్యక్తులు, వలస కార్మికులకు హెచ్ఐవీ సోకే అవకాశాలు ఎక్కువ ఉన్నందున, వారిలో అవగాహన పెంచేందుకు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోంది. దాదాపు 2 లక్షల మంది ఈ సేవలు అందుకుంటున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 2,181 హెచ్ఐవీ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. దాదాపు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవీ నిర్ధరణ పరీక్షలు చేస్తున్నారు. హెచ్ఐవీ సోకిందని తెలియగానే ఏఆర్టీ చికిత్స మొదలు పెడుతున్నారు. హెచ్ఐవీ రోగులకు అవసరమైన మందులను 60 ఏఆర్టీ కేంద్రాలు, 161 లింక్ ఏఆర్టీ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. బాధితుల ఆర్థిక సంక్షేమం కోసం ప్రభుత్వం పింఛను కూడా ఇస్తోంది. హెచ్ఐవీ రోగుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారు కాబట్టి, అనుమానం ఉన్న వ్యక్తులు ఎవరైనా నిర్భయంగా పరీక్షలు చేయించుకోవచ్చు. హెచ్ఐవీ బాధితులకు ఆర్థిక సాయం కోసం ఏఆర్టీ పింఛను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఆర్టీ, లింక్ ఏఆర్టీ కేంద్రాల ద్వారా హెచ్ఐవీ బాధితులకు ఉచితంగా మందులు, పరీక్షలు, సలహాలు అందిస్తున్నారు. హెచ్ఐవీ బాధితులకు సామాజిక చికిత్స అందించడానికి కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహిస్తున్నారు. హెచ్ఐవీ బాధితులకు హెపటైటిస్ వ్యాక్సిన్ ఇస్తున్నారు. ట్రాన్స్జెండర్లకు వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించడానికి ప్రత్యేక కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. ప్రజల్లో సుఖవ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో 55 ప్రత్యేక సురక్ష క్లినిక్లను అందుబాటులో ఉంచింది. ప్రజలకు సురక్షితమైన రక్తం సరఫరా చేయడానికి 227 బ్లడ్ బ్యాంక్లు, 156 రక్త నిధి కేంద్రాల్ని నెలకొల్పింది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో హెచ్ఐవీ/ఎయిడ్స్ గురించి అవగాహన పెంచడానికి విస్తృతమైన కార్యక్రమాల్ని ఎపిశాక్స్ నిర్వహిస్తోంది. ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగా హెచ్ఐవీ బాధితులకు సకాలంలో వైద్యం అందుతోంది. ప్రజల్లో హెచ్ఐవీ గురించి అవగాహన పెరిగింది. హెచ్ఐవీ బాధితులపై సామాజిక వివక్ష తగ్గింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ 'ప్రపంచ ఎయిడ్స్ దినం' సందర్భంగా విజయవాడలో ఆదివారం ఉదయం 8 గంటలకు భారీ ర్యాలీ చేపట్టనుంది. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వివిధ అవగాహన కార్యక్రమాల్ని ఏర్పాటు చేసింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

హెచ్ఐవీ/ఎయిడ్స్పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ఈ ఏడాది ఆగస్టు 12 నుంచి నవంబరు 12 వరకు "మీకు తెలుసా?" పేరిట ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. ప్రతి ఒక్క ప్రభుత్వ విభాగాన్ని ఇందులో భాగస్వామ్యం చేశారు. పట్టణాలు, గ్రామాల్లో, ముఖ్యంగా కళాశాలలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా, యువత స్థాయి నుంచే హెచ్ఐవీ/ఎయిడ్స్పై అవగాహన కల్పించారు. దీంతోపాటు, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (ఎన్ఏసీవో) మద్దతుతో, ఏపీఎస్ఏసీఎస్ "యూత్ఫెస్ట్ 2024-2025" మారథాన్ కూడా నిర్వహించింది. స్త్రీ, పురుషులతో పాటు ట్రాన్స్జెండర్లను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చైతన్యవంతం చేశారు. లింగ సమానత్వాన్ని చాటేలా, ఈ మూడు విభాగాల్లోనూ ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు. రాష్ట్రస్థాయిలో విజేతలను జాతీయ స్థాయి మారథాన్కు ఎంపిక చేశారు. 9, 11 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు. చాలామంది ప్రజలు హెచ్ఐవీ, ఎయిడ్స్ ఒకటే అనుకుంటున్నారు. అది నిజం కాదు. హెచ్ఐవీ అంటే "హ్యూమన్ ఇమ్యునో డెఫిసియన్సీ వైరస్". ఈ సూక్ష్మక్రిమి మానవ శరీరంలో ప్రవేశించి, శరీరంలోనే వృద్ధి చెంది, రోగ నిరోధక శక్తిని క్రమేణా నాశనం చేస్తుంది. ఈ కారణంగా ప్రజల ఆరోగ్యం క్రమంగా క్షీణించి అనేక వ్యాధుల బారిన పడతారు. ఎయిడ్స్ (%గూ×ణూ%) అంటే, "అక్వైర్డ్ ఇమ్యునో డెఫిసియన్సీ సిండ్రోమ్". హెచ్ఐవీ మానవ శరీరంలో వృద్ధి చెందాక, రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు ఏర్పడే అనారోగ్య పరిస్థితి ఇది. హెచ్ఐవీ ఉన్న అందరూ ఎయిడ్స్ రోగులు కాదు. హెచ్ఐవీ నుంచి ఎయిడ్స్ దశలోకి మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. హెచ్ఐవీ సోకినప్పటికీ, బలవర్ధకరమైన ఆహారం, క్రమం తప్పని చికిత్స, వ్యాయామాలతో చాలా ఏళ్ల పాటు సాధారణ ప్రజల్లాగే ఆరోగ్యంగా జీవించవచ్చు.

## విద్యార్థి మిస్సింగ్ కేసు నమోదు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 30-11-2024 తేదీ మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో శ్రీనివాస్ కుమార్తె పిండం కావేరి, వయసు 17, C/SC-మలా, బొండాడ వారి పేట, చల్లపల్లి గ్రామం, ఉప్పల గుప్త మండలం, Dr.B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా అను విద్యార్థిని SWCGH no.1 హాస్టల్ నుండి తాను చదువుతున్న ఆర్ట్స్ కాలేజీకి వెళ్లినట్లు తిరిగి హాస్టల్ కు రాలేనట్లు విచారించగా ఆచూకీ తెలియక పోవడంతో హాస్టల్ వసతి గృహ సంక్షేమ అధికారిని అయినా శ్రీమతి ఇంజరపు నాగమణి ఇచ్చిన ఫిర్యాదు పై రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు Cr.no.636/2024 U/h Girl missing కేసు నమోదు చేయడం జరిగింది. సదరు missing విద్యార్థిని హాస్టల్ నుంచి కాలేజీకి వెళ్ళిన సమయంలో మెరూన్ రంగు టాప్ మరియు తెలుపు రంగు ఫ్యాంటు తెలుపు రంగు చున్నీ ధరించి ఉన్నట్లు ఫిర్యాది తెలియపరిచినారు. సదరు విద్యార్థిని గురించి ఆచూకీ తెలిసిన యెడల, ఈ క్రింది పోలీస్ అధికారులను సంప్రదించగలరు.

SI ఢ P. విజయ్ కుమార్-9908884719
CI ఢ V. అప్పారావు-9440796532
3 టౌన్ పోలీస్ స్టేషన్ రాజమహేంద్రవరం.

## హెచ్ఐవీ పిల్లల్లో మనోధైర్యాన్నికల్పించాలి

**డాక్టర్ సరస్వతి, ఏపీ శాక్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** చిన్న పిల్లల్లో ఎయిడ్స్ పట్ల అవగాహనతోపాటు వారిలో మనోధైర్యాన్ని కల్పించి వారికి అండగా నిలబడేందుకు కమ్యూనిటీ బ్రేక్ ఫాస్ట్ ను పున్నమి ఘాట్ లో శనివారం ఏర్పాటు చేసినట్లు ఏపీ శాక్స్ (ఏపీ శాక్స్ - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సరస్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ ముఖ్యంగా హెచ్ఐవి తో జీవిస్తున్న పిల్లల్లో మనోధైర్యాన్ని పెంచడానికి ఇలాంటి కార్యక్ర మాలు దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా పిల్లలతో కలిసి అందరూ కూడా బ్రేక్ ఫాస్ట్ చేయడం ద్వారా వాళ్లలో మనోధైర్యాన్ని పెంచాలి అనే ఒక మంచి సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 60 మంది చిన్నపిల్లలు తో పాటు ప్రముఖులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా వైఆర్జీ కేర్ సంస్థ మరియు ఏపీ శాక్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు డా. టి. మంజుల, డా. కామేశ్వర్ ప్రసాద్, డా. భాగ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రవర్తి, అడిషనల్ డీఎం అండ్ హెచ్వో డా. జే. ఉషారాణి, కోఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, తంబు రాజ్, వైఆర్జీ కేర్ సంస్థ, ఏపీ శాక్స్ సిబ్బంది తదితరలు పాలోన్నారు.

## పిహెచ్ ఆకస్మిక తనిఖీ

**తూర్పు గోదావరి, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు పీహెచ్ సి బ్రాహ్మణగూడెం ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పీహెచ్ సి లో పలు విభాగాలను, రికార్డ్స్ ను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్త పరిచారు. హాస్పిటల్ కి వచ్చిన ప్రజలతో మర్యాద గా మెలగాలని ఉత్తమ మైన సేవలు ను అందించాలని ఆదేశించారు. పీహెచ్ సిహెు పరిధిలో జరుగుతున్నా ఎన్ సి డి ( అసంక్రమిత వ్యాధులు) , ఆర బి ఎస్.కె ( రాష్ట్రీయ బాల స్వస్త ఆరోగ్య కార్యక్రమం) , ఎస్ ఏ ఏ ఎన్ ఎస్ (సోషల్ అవేర్నెస్ యాక్షన్ ప్లాన్ టూ ది పనే మోని సక్సెస్ఫుల్లీ) చిన్న పిల్లలో న్యుమోనియా లక్షణాలు తదితర కార్యక్రమాలను పర్యవేక్షించాలని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూ చించారు ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ పాటు డాక్టర్స్ మమ్మీ , హరిప్రసాద్, నిషాంత్ మెడిక సి ల్ ఆఫీసర్స్ డాక్టర్ కే నిషిత, పి ఆర్ ఎల్ దేవి ,హెల్త్ సూపర్ వైజర్ ఏ రామచంద్ర రావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## సూర్యకి షాక్ ఇచ్చిన యంగ్ హీరో !



కోలీవుడ్ స్టార్ సూర్య 44వ చిత్రం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఆ సినిమాకి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాకు ఇంతవరకూ టైటిల్ నిర్ణయించలేదు. ప్రచారం పనులు మొదలు పెట్టడానికి రెడీ అవుతోన్న టైటిల్ మాత్రం రివీల్ చేయలేదు. అయితే టైటిల్ విషయం లో తాజాగా ఓ సమస్య వెలుగులోకి వచ్చింది. సూర్య సినిమాకి స్టోరీ ఆధారంగా కల్ట్ అనే టైటిల్ పెట్టాలని కార్తీక్ సుబ్బరాజ్ భావిస్తున్నాడు. కానీ ఇదే టైటిల్ యంగ్ హీరో అధర్వ సినిమాకు పెట్టారు. ఆ టైటిల్ ఛాంబర్ లో కూడా రిజిస్టర్ అయింది. అయితే ఈ టైటిల్ విషయంలో కార్తీక్ సుబ్బరాజ్ ఆ సినిమా మేకర్స్, అధ్వర్యతో చర్చించగా, తమ సినిమాను కాదని మరో చిత్రానికి టైటిల్ ఇచ్చే ఉద్దేశం లేదని చెప్పారుట. తమ సినిమాకి కల్ట్ అనే టైటిల్ పక్కాగా యాప్ట్ అవుతుందని కార్తీక్‌ని మరో టైటిల్ చూసుకోవాల్సిందిగా తెగేసి చెప్పినట్లు సమాచారం. దీంతో సూర్య 44కి టైటిల్ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. సూర్య చిత్రాన్ని సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ప్రచారం పనులు కూడా మొదలు పెట్టడానికి రెడీ అవుతున్నారు. ఇప్పుడేమో టైటిల్ సెట్ కాని పరిస్థితి. మరి దీనికి సంబంధించి నేరుగా హీరో సూర్య రంగంలోకి దిగి అడిగితే ఇస్తారేమో చూడాలి.

సినీ వాయిస్ CINEMA

## రీమ్ సమీర్
## షేక్ స్టైల్ స్టన్నర్



రీమ్ సమీర్ షేక్ 8 సెప్టెంబర్ 2002న జన్మించారు. ఆమె ఒక భారతీయ నటి. ఆమె భారతీయ టెలివిజన్ మరియు హిందీ సినిమాలలో తన పనికి ప్రసిద్ధి చెందింది. ఆమె కెరీర్‌లో వివిధ ప్రదర్శనలలో ముఖ్యమైన పాత్రలు ఉన్నాయి. ఈ షోలలో కొన్ని యే రిష్తా క్యా కెహ్లాతా హై, నా బోలే తుమ్ నా మైనే కుచ్ కహా మరియు చక్రవర్తిన్ అశోక సామ్రాట్. తుజ్సే హైరాబ్తాలో రీమ్ తన ప్రతిభను ప్రదర్శించి మరింత మంది అభిమానులను సంపాదించుకుంది. ఆమె గుల్ మకై చిత్రంలో కూడా నటించింది. ఫనా: ఇష్క్ మే మార్జవాన్‌లో, ఆమె ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. ఆమె ఖత్రా ఖత్రా ఖత్రా అనే కామెడీ సిరీస్‌లో కనిపించింది. ఇటీవల, ఆమె తేరే ఇష్క్ మే ఘయాల్ టీమ్‌లో చేరింది. ఈ షోలో ఆమె ద్విపాత్రాభినయం చేసింది. ఆమె పాత్రలు ఈషా శర్మ మరియు కావ్య. ఈ పాత్ర 2023లో ఆమె దృష్టిని చాలా ఆకర్షించింది. 2024లో, రీమ్ లాఫ్టర్ చెఫ్స్ అనే మరో కలర్స్ టీవీ షోలో పాల్గొంది. ఈ షోకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. నటిగా ఆమె బహుముఖ ప్రజ్ఞను ఇది హైలెట్ చేసింది. రీమ్ వివిధ కళా ప్రక్రియలలో తన నైపుణ్యాలను నిరూపించుకుంటూనే ఉంది. ఆమె నటనకు వీక్షకుల నుండి ప్రశంసలు లభిస్తున్నాయి. రీమ్ సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా యాక్టివ్‌గా ఉంటారు. ఇటీవల ఆమె అందరి దృష్టిని ఆకర్షించిన ఫోటోను షేర్ చేసింది. ఫోటోలో, ఆమె బీచ్ డేని ఎంజాయ్ చేస్తూ స్టైలిష్ బ్లాక్ దుస్తులను ధరించింది. చిత్రానికి ఉల్లాసమైన ప్రకంపనలను జోడిస్తూ "బీచ్ బేబీ" అనే శీర్షిక ఉంది. ఫోటో ఆమె సహజ సౌందర్యాన్ని కలిగి ఉంది.

## రానా వెళ్లే గ్యాదరింగ్స్‌లో శ్రీలీల.. సిద్ధుతో సందడి !



టాలీవుడ్ హల్క్ దగ్గుబాటి రానా హోస్ట్‌గా వ్యవహరిస్తున్న లేటెస్ట్ టాక్ షో 'ది రానా దగ్గుబాటి షో'. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ఆ షోను భారీగా ప్లాన్ చేసిందనే చెప్పాలి. తొలి ఎపిసోడ్ ను రీసెంట్‌గా గోవాలో జరిగిన ప్రతిష్టాత్మకమైన 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా - ఈవెంట్‌లో స్క్రీనింగ్ చేశారు. అమెజాన్ ప్రైమ్ వీడియో అన్ స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ సిరీస్‌గా స్ట్రీమింగ్ అవుతున్న ఆ షో ఫస్ట్ ఎపిసోడ్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంది. మొదటి ఎపిసోడ్‌లో నేచురల్ స్టార్ నాని, యంగ్ హీరో తేజ సజ్జా, హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ సందడి చేశారు. ఇప్పుడు రెండో ఎపిసోడ్‌కు స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, యంగ్ హీరోయిన్ శ్రీలీల గెస్టులుగా వచ్చిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన ప్రోమో ఇప్పటికే అలరించగా.. నిర్వాహకులు తాజాగా ఎపిసోడ్‌ను స్ట్రీమింగ్ చేశారు. సిద్ధు, రానా.. శ్రీలీలను సరదాగా టీజ్ చేశారు. ముగ్గురూ కలిసి సందడి చేశారు. ఎపిసోడ్‌లో భాగంగా శ్రీలీల అప్‌కమింగ్ ప్రాజెక్టుల కోసం అంతా మాట్లాడారు. ఆ సమయంలో ఆమె బాలీవుడ్ డెబ్యూ కోసం రానా, సిద్ధూ అడిగారు. కానీ శ్రీలీల ఎలాంటి ఆన్సర్ ఇవ్వలేదు. ఎందుకంటే మేకర్స్ నుంచి ఇంకా అఫీషియల్ అనౌన్స్మెంట్ రాలేదు కనుక ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదేమో. అదే సమయంలో తాను హాజరయ్యే గ్యాదరింగ్స్‌లో శ్రీలీల తరచుగా హాజరు కావడం గురించి రానా ప్రస్తావించగా.. యంగ్ బ్యూటీ ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. 'నేను వెళ్ళే ప్రతి పెళ్ళిలో నిన్ను, మీ అమ్మని చూస్తుంటాను, నా కజిన్స్ నిన్ను వాళ్ళ చెల్లి అని పిలవడం విన్నాను.. అసలేం జరుగుతోంది' అని రానా అనగా.. తాము మీ (రానా) స్వస్థలమైన కారంచేడుకు దగ్గరగా ఉన్న ఒంగోలు నుంచి వచ్చామని, సంక్రాంతికి తరచుగా వెళ్తుంటామని చెప్పారు శ్రీలీల.

క్రీడా వాయిస్

### తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై
## 295 పరుగుల తేడాతో భారీ విజయం



అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో దుమ్మురేపింది. ఆల్‌రౌండ్ షోతో కంగారూలను కంగారు పెట్టించింది. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాస్ పరాజయాన్ని మరిచి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. అదే జోరులో రెండో టెస్టులోనూ విజయం సాధించాలని టీమిండియా పట్టుదలతో సిద్ధమవుతోంది. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా రెండో టెస్టు ప్రారంభం కానుంది. పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే పెర్త్ టెస్టులో అజేయ శతకంతో చెలరేగిన విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌లో పలు రికార్డులపై కోహ్లి కన్నేశాడు. అడిలైడ్ టెస్టులో మరో 23 పరుగులు సాధిస్తే.. డే/నైట్ టెస్టుల్లో 300 పరుగుల మార్క్‌ను అందుకున్న తొలి భారత ప్లేయర్‌గా కోహ్లి ఘనత సాధిస్తాడు.పింక్ బాల్ టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లి (277), రోహిత్ శర్మ (173), శ్రేయస్ అయ్యర్ (155) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. కాగా, వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా రికార్డును అడిలైడ్ టెస్టులో కోహ్లి బ్రేక్ చేసే అవకాశం ఉంది. అడిలైడ్‌లో లారా 611 పరుగులు చేయగా కోహ్లి 509 పరుగులు చేశాడు. అయితే మరో 44 పరుగులు చేస్తే సర్ వివ్ రిచర్డ్స్‌ను కోహ్లి దాటేస్తాడు. అడిలైడ్ వేదికగా అత్యధిక పరుగులు సాధించిన పర్యాటక జట్టు బ్యాటర్లలో బ్రియాన్ లారా (610), సర్ వివ్ రిచర్డ్స్ (552).

## ఆ భారత ప్లేయర్‌ను చూసి నేర్చుకోండి: ఆస్ట్రేలియాకు పాంటింగ్ సూచనలు

పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో 295 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అనంతరం కొండంత లక్ష్యాన్ని ఛేదించలేక బ్యాటర్లు చతికిలపడ్డారు. ఈ నేపథ్యంలో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టులో విజయం సాధించి అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఆస్ట్రేలియా ఉవ్విళూరుతోంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే రెండో టెస్టు ముంగిట ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్‌కు ఆ దేశ దిగ్గజ బ్యాటర్ రికీ పాంటింగ్ కీలక సూచనలు చేశాడు. విరాట్ కోహ్లి ఆటను చూసి బ్యాటింగ్ చేయాలని అన్నాడు."పెర్త్ టెస్టులో అందరు బ్యాటర్లలో లబుషేన్ ఎక్కువ తడబడినట్లు అనిపించింది. పటిష్టమైన బౌలింగ్ దళం, కష్టతరమైన వికెట్ అని అర్థం చేసుకోవచ్చు. కానీ అతను సత్తాచాటడానికి ప్రయత్నించాల్సింది. విరాట్ కోహ్లి తన ఆటను నమ్మాడు. తొలి ఇన్నింగ్స్‌లో కంటే రెండో ఇన్నింగ్స్‌లో భిన్నమైన ఆటగాడిగా కనిపించాడు. ప్రత్యర్థిని ఎదుర్కోవడం కంటే తప్పించుకుంటూ తన బలాన్ని నమ్మాడు. లబుషేన్-స్మిత్ కూడా అలానే ఆడాలి. సత్తాచాటడానికి తమ సొంత మార్గాల్ని కనుగొని ఆడాలి. బుమ్రా వంటి బౌలర్లను ఎదుర్కోవడానికి మార్గాలు అన్వేషించాలి. వాళ్లపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించాలి" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో స్మిత్ బుమ్రా బౌలింగ్‌లో గోల్డెన్ డకౌటవ్వగా, లబుషేన్ 52 బంతులు ఎదుర్కొని 2 పరుగులు చేసి సిరాజ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో లబుషేన్ 5 బంతుల్లో 3 పరుగులు, స్మిత్ 60 బంతుల్లో 17 పరుగులు చేసి బుమ్రా-సిరాజ్ బౌలింగ్‌లో ఔటయ్యారు. మరోవైపు విరాట్ కోహ్లి తొలి ఇన్నింగ్స్‌లో 12 బంతుల్లో 5 పరుగులు చేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో 143 బంతుల్లో అజేయంగా 100 పరుగులు సాధించాడు.



ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్


నవంబర్ 22-26: తొలి టెస్టు- భారత్ 295 పరుగుల విజయం, డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30), డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50), డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు), జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).

## ఉత్కంఠ పోరులో పుణెరి పల్టాన్ విజయం

ప్రోకబడ్డీ లీగ్ సీజన్-11 ఆసక్తికరంగా సాగుతోంది. ఉత్కంఠ పోరులో గుజరాత్ జెయింట్స్‌పై పుణెరి పల్టాన్ ఆఖరి రైడ్‌లో పైచేయి సాధించి ఒక్క పాయింట్ తేడాతో నెగ్గింది. శుక్రవారం నొయిడా వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్‌పై 34-33 పాయింట్ల తేడాతో విజయఢంకా మోగించి పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. ఈ సీజన్‌లో 15 మ్యాచ్‌లు ఆడిన పుణెరికి ఇది ఏడో విజయం. మరోవైపు 14 మ్యాచ్‌ల ఆడిన గుజరాత్ జెయింట్స్‌కు ఇది తొమ్మిదో ఓటమి. నాలుగు విజయాలతో టేబుల్‌లో 10వ స్థానంలో నిలిచింది. మ్యాచ్ ఆరంభం నుంచే గుజరాత్-పుణెరి జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. రైడింగ్, ట్యాకిల్ నువ్వానేనా అన్నట్లుగా పోరాడాయి. తొలి అర్ధభాగాన్ని 16-16తో ముగించాయి. రెండో అర్ధభాగంలోనూ ఇరు జట్లు అదే జోరు ప్రదర్శించాయి. చెరో సారి ప్రత్యర్థి జట్టును ఆలౌట్ చేశాయి. అయితే ఆఖరి రైడ్‌కు ముందు స్కోరు 33-33తో సమమైంది. కానీ చివరి రైడ్‌లో గుమన్‌ను పట్టేసి పుణెరి విజయం సాధించింది. పుణెరి పల్టాన్ జట్టులో కెప్టెన్ ఆకాశ్ షిండే 12 పాయింట్లతో సత్తాచాటాడు. గుజరాత్ జెయింట్స్ సారథి 16 పాయింట్లతో పోరాడాడు.నొయిడా వేదికగా శుక్రవారం జరిగిన మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌పై హర్యానా స్టీలర్స్ 42-30 తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో 15 మ్యాచ్‌లు ఆడిన హర్యానాకు ఇది 12వ విజయం. తన అగ్రస్థానాన్ని హర్యానా మరింత పదిలం చేసుకుంది. మరోవైపు 14 మ్యాచ్‌లు ఆడిన తలైవాస్‌కు ఇది ఎనిమిదో ఓటమి. అయిదు విజయాలతో తొమ్మిదో స్థానంలో ఉంది. తొలి అర్ధభాగం ముగిసేసరికి తమిళ్ తలైవాస్‌పై హర్యానా స్టీలర్స్ 13-10తో పైచేయి సాధించింది. రెండో అర్ధభాగంగా మరింత దూకుడుగా పాయింట్లు సాధించింది. వినయ్ 9 పాయింట్లు, రాహుల్ 6 పాయింట్లతో విజయంలో కీలక పాత్ర పోషించారు.

### అమ్ముడుపోనీ
## స్టార్ ఆటగాళ్లలో శార్దూల్ ఠాకూర్

ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడుపోనీ స్టార్ ఆటగాళ్లలో శార్దూల్ ఠాకూర్ ఒకరు. కనీస ధర రూ.2 కోట్లతో వచ్చిన ఈ స్టార్ ఆల్‌రౌండర్ కోసం ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అతని మాజీ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కూడా బిడ్ వేయలేదు. గతేడాది డిసెంబర్‌లో చివరిగా భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన శార్దూల్‌కు ఇది ఊహించని ఎదురుదెబ్బ. అతను



వేలంలో కొనుగోలు కాకపోవడం క్రికెట్ అభిమానులను విస్మయానికి గురిచేసింది. కానీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో శార్దూల్ ఠాకూర్ ప్రదర్శనను చూసిన అనంతరం అభిమానులు తమ మనస్సు మార్చుకున్నారు. ఫ్రాంచైజీల వ్యూహాలు సరైనవిగా అభివర్ణిస్తున్నారు. ఇంతకీ అసలేం జరిగిందంటే... దేశవాళీ ధనాధన్ టోర్నీలో చెత్త బౌలర్‌గా శార్దూల్ అపకీర్తి మూటగట్టుకున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఓ మ్యాచ్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్‌గా అరుణాచల్ ప్రదేశ్ బౌలర్ రమేశ్ రాహుల్ సరసన రికార్డులకెక్కాడు. కేరళతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఈ కోరుకోని ఘనత సాధించాడు.నాలుగు ఓవర్లు వేసిన శార్దూల్ ఠాకూర్ ఏకంగా 17.25 ఎకానమీ రేటుతో 69 పరుగులు సమర్పించుకున్నాడు. సంజు శాంసన్ వికెట్ తీసినప్పటికీ శార్దూల్‌కు ధారళంగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ మెగా టోర్నీలో కొన్నిరోజుల ముందు రమేశ్ రాహుల్ కూడా 69 పరుగులు ఇచ్చాడు. కాగా, అంతకుముందు ఈ రికార్డు హైదరాబాద్ బౌలర్ పగడాల నాయుడు (1/67) పేరిట ఉండేది. 2010లో ముంబైతో జరిగిన మ్యాచ్‌లో నాయుడు 67 పరుగులు ఇచ్చాడు. కాగా, కేరళతో జరిగిన మ్యాచ్‌లో ముంబై 43 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన కేరళ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 234 పరుగులు చేసింది. సల్మాన్ నిజార్ (99 నాటౌట్‌బీ 49 బంతుల్లో, 5 ఫోర్లు, 8 సిక్సర్లు), రోహన్ (87బీ 48 బంతుల్లో, 5 ఫోర్లు, 7 సిక్సర్లు) సత్తాచాటారు. మోహిత్ (4/44) నాలుగు, శార్దూల్ (1/69) ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. అజింక్య రహానె (68బీ 35 బంతుల్లో, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) పోరాడాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com